WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 17 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 108
పేజీలు: 08 | వెల: రూ.2:00



## సుప్రీం తదుపరి సీజేఐగా జస్టిజ్ బీఆర్ గవాయ్

**సిఫారసు చేసిన కొలీజియం**

న్యూఢిల్లీ,ఏప్రిల్16(సాక్ష్యం): భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో

మిగతా 2 లో..



## భారీగా పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఏప్రిల్16(సాక్ష్యం): ప్రపంచవ్యాప్తంగా చోటు-చేసుకుంటు-న్న వాణిజ్య మార్పులు భారత మార్కెట్‌పై భారీ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.1,650 పెరిగి 10 గ్రాములకు రూ.98,100కు చేరాయి. ఇదే సమయంలో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా రూ.1,650 పెరిగి రూ.97,650 స్థాయికి చేరుకుంది. ఈ ధరలు ప్రస్తుతం ఆల్ -టైం గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా-చైనా వాణిజ్య సంబంధాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అనేక మంది కూడా సురక్షితమైన బంగారం పెట్టు-బడులపైన ఫోకస్ చేస్తున్నారు.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ఆ భూముల్లో చెట్ల నరికివేతపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అనుమతులు తీసుకోకుండా చెట్లను కొట్టివేసినట్లు తేలితే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సహా సంబంధిత అధికారులు అందరినీ జైలుకు పంపిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై బుధవారం జరిగిన విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.



# అనుమతి తీసుకున్నారా?

## వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

- కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం సీరియస్
- సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం
- ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం
- నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం
- స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...విచారణ మే 15కు వాయిదా

న్యూఢిల్లీ,ఏప్రిల్16(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది.

మిగతా 2 లో..

## ఉర్దూ దేశీయ భాషే..

**దానిని తిరస్కరించే అధికారం లేదు**

**ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,ఏప్రిల్16(సాక్ష్యం): సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ–షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ–ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం

మిగతా 2 లో..

## వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

- స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ
- విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,ఏప్రిల్16(సాక్ష్యం): వక్ఫ సవరణ చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు–చేసిన

మిగతా 2 లో..

## సుప్రీం తీర్పును స్వాగతించిన బీఆర్ఎస్

**ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్న కెటిఆర్**

**సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు**

**కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం**

**మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్16(సాక్ష్యం): కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది.ఇది ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం

మిగతా 3 లో..


## నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

- నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి
- భూభారతితో సమస్యలకు చెల్లుచీటి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్16(సాక్ష్యం): ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.

మిగతా 2 లో..






# దేశాన్ని లూటీచేసిన నెహ్రూ కుటుంబం

- దేశాన్ని అవినీతమయంగా చేశారు
- కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపాటు



న్యూఢిల్లీ,ఏప్రిల్16(సాక్ష్యం): నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు– ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢిల్లీలో

మిగతా 2 లో..

## 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

**చైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం**

హైదరాబాద్,ఏప్రిల్16(సాక్ష్యం): తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ

మిగతా 2 లో..



# సంపాదకీయం

## చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహితంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శత్రువులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్యాంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# అనుమతి తీసుకున్నారా?

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు.
మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.
అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు.
పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది. తెలంగాణలో గచ్చిబౌలి భూముల విషయంలో పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా కేంద్ర సాధికారిక కమిటీ ఒక కీలక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో పలు సూచనలు, సిఫార్సులతో పాటు పర్యావరణం, అడవుల పరిరక్షణపై గాఢమైన దృష్టిని వెల్లడించింది. గచ్చిబౌలి భూముల్లో అటవీ లక్షణాలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసిన సీఈసీ, తుది నివేదిక కోసం అటవీ సర్వే అనంతరం నాలుగు వారాల గడువు కోరింది. సీఈసీ నివేదిక ప్రకారం, హైకోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు గచ్చిబౌలి భూములపై ఎలాంటి కొత్త నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టరాదు. ఇది పర్యావరణానికి గల ప్రమాదాన్ని తక్షణమే నివారించేందుకు తీసుకున్న ప్రాథమిక చర్యగా పేర్కొనవచ్చు. అటవీ లక్షణాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో అటవీ శాఖ, పర్యావరణ నిపుణులు, ఐటీ-, రిమోట్ సెన్సింగ్ నిపుణులతో కూడిన కమిటీని పునఃఆయోజించాలంటూ సిఫార్సు చేసింది. అలాగే, గ్రామీణ,పట్టణ భూగతుల మధ్య స్పష్టత తీసుకురావాల్సిన అవసరాన్ని సూచించింది. తెలంగాణ స్టేట్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ పర్యావరణ అంచనా నివేదికను ఉద్దేశపూర్వకంగా నివారించిందని సీఈసీ ఆరోపించింది. ఇది గచ్చిబౌలి భూముల అభివృద్ధిపై సరైన సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకున్నట్లు- భావించవచ్చు. దీనిపై దావాలకు సంబంధించి పూర్తి స్థాయి ఆడిట్ అవసరం అని కమిటీ స్పష్టం చేసింది. గచ్చిబౌలిలో ఉన్న జంతువులు, పక్షులు, సరస్సులు వంటి పర్యావరణ అంశాలు పరిగణనలోకి తీసుకుని ఆ ప్రాంతాన్ని పర్యావరణ రక్షిత ప్రాంతంగా ప్రకటించాలంటూ సిఫార్సు చేసింది. అంతేకాకుండా, చెట్లు- తొలగించిన యంత్రాలను జప్తు చేసి, తప్పుదారి పట్టించే ప్రకటనలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో సరైన అంచనా లేకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం సరికాదని సీఈసీ పేర్కొంది. అందువల్ల, అభివృద్ధి కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించింది. భూమిపై హక్కు నిర్ణయించేవరకు టీ-జీఐఐసీ చేసే గుత్తేదారీ, లీజు, లావాదేవీలపై స్టే విధించాలని సిఫార్సు చేసిన సీఈసీ.. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, యూనివర్సిటీ-కి మురుగు కలుపుదల 12 నెలల్లో ఆపాలని సూచించింది. భూకబ్జా ఆరోపణల పై ప్రత్యేక విచారణ కమిటీ- నియమించాలని సీఈసీ కోరింది.

## నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

మొదటిపేజీ తరువాయి..

అలాగే.. వికారాబాద్ జిల్లా పుడూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.



## దేశాన్ని లూటీచేసిన నెహ్రూ కుటుంబం



మొదటిపేజీ తరువాయి..

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. ఇలా వెళ్లడం రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు దేశం కోసం చేసిన పనులు కావన్నారు. వీరు బహిరంగ అవినీతికి పాల్పడ్డారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ పెట్టింది. ఈ కేసును ఏప్రిల్ 25వ తేదీన విచారణ జరపనున్నట్లు- ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. అయితే ఇదే కేసులో ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటలకే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చడం గమనార్హం.

## ఎటిఎంలా నేషనల్ హెరాల్డ్ ఆస్తుల వినియోగం

### కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిజెపి నేత రవిశంకర్

న్యూఢిల్లీ,ఏప్రిల్16(సాక్ష్యం): నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగపత్రం నమోదు చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా ఈడీ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టారు. మోడీ కుట్రలతో ఇడి కేసులు నమోదు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఏఐసిసి కార్యాలయంతో పాటు, పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు నిరసనలకు దిగారు. దీనిపై భాజపా స్పందిస్తూ.. చారిత్రక నేపథ్యం గల నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను కాంగ్రెస్ అగ్రనేతలు తమ ప్రైవేటు ఏటీఎంగా వాడుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంది కానీ.. ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేసి నేషనల్ హెరాల్డ్‌కు ఇచ్చే హక్కు లేదని భాజపా సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. దేశ రాజధానిలోని బహదూర్ షా జాఫర్ మార్గ్ నుంచి ముంబయి, లఖ్‌నవూ, భోపాల్, పట్నా వరకు దేశవ్యాప్తంగా ఉన్న విలువైన ప్రజాఆస్తులను యంగ్ ఇండియా లిమిటెడ్ ద్వారా గాంధీ కుటుంబం చేతుల్లోకి బదిలీ చేయడానికి ఈ కార్పొరేట్ కుట్ర పన్నారని ఆరోపించారు. 'అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్' కు సంబంధించిన 99శాతంషేర్లను కేవలం రూ.50 లక్షలకు బదలాయించుకొని, రూ.రెండు వేల కోట్ల విలువ చేసే ఆస్తుల్ని గాంధీ కుటుంబం తప్పుడు మార్గాన కైవసం చేసుకుందని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రజల గొంతును బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ వార్తా పత్రికను గాంధీ కుటుంబం తమ ప్రైవేట్ ఏటీఎంగా వాడుకున్నారని దుయ్యబట్టారు. ఈ కేసును కొట్టివేయించడానికి సోనియాగాంధీ, రాహుల్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ విఫలమయ్యానని..చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. అక్రమాలకు పాల్పడినవారు తప్పించుకోవడానికి ఇది కాంగ్రెస్ పాలన కాదని..ప్రధాని నరేంద్ర మోదీ నడిపిస్తున్న దేశమని అన్నారు. ఇక్కడ రాజ్యాంగానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగపత్రం నమోదు చేసింది. సోనియాను మొదటి నిందితురాలి (ఏ-1)గా, రాహుల్‌ను ఏ-2గా దీనిలో పేర్కొంది. న్యాయరీత్యా విచారణ చేసే హక్కు కోణంలో న్యాయమూర్తి దీనిని పరిశీలించి, తదుపరి విచారణను ఈనెల 25కి వాయిదా వేశారు. కేసు డైరీలను తమ పరిశీలన కోసం సమర్పించాలని ఈడీ తరఫు న్యాయవాదిని ఆదేశించారు. కాంగ్రెస్ నేతలు శ్యాం పిట్రోడా, సుమన్ దుబె తదితరులను కూడా ఈ కేసులో నిందితులుగా ఈడీ పేర్కొంది.

## వ్యవసాయరంగంపై ఆసక్తిని పెరగాలి

కరీంనగర్,ఏప్రిల్16(సాక్ష్యం): శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నా నేడు యువత పట్టణాల్లో ఉద్యోగాలు చేసేందుకే అధికంగా ఆసక్తిని చూపుతున్నారని కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు అదే రీతిలో ఉన్నారని తెలిపారు. తరచూ వ్యవసాయ నైపుణ్యతపై శిక్షణ నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగానికి సరైన అవగాహన లేక, సేద్యంలో పలురకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## లావణ్య ఇంటిముందు రాజ్‌తరుణ్ పేరెంట్స్ ఆందోళన

హైదరాబాద్,ఏప్రిల్16(సాక్ష్యం): రాజ్ తరుణ్ లావణ్య వివాదం మళ్లీ మొదలైంది. బుధవారం రాజ్ తరుణ్ తల్లిదండ్రులు కోకాపేటలోని లావణ్య ఇంటి ముందు ఆందోళనకు దిగారు. లావణ్య ఉంటున్న ఇల్లు రాజ్ తరుణ్ ది అని.. తన కొడుకు కష్టపడి కట్టుకున్న ఇల్లు అని అన్నారు. లావణ్య తమ ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సొంత ఇల్లు ఉండి తాము బయట ఎందుకు ఉండాలని నిలదీశారు. తాము నడవలేని స్థితిలో ఉన్నామని.. తమ ఇల్లు తమకు కావాలని న్యాయం చేయాలని కోరుతున్నారు. అయితే ఇది తన ఇల్లు అని..ఈ ఇంట్లో 15 ఏళ్లుగా ఉంటున్నానని లావణ్య చెబుతున్నారు. రాజ్ తరుణ్ తల్లిదండ్రులు 15 మందిని తీసుకొచ్చి తనపై దాడి చేయించారని లావణ్య ఆరోపిస్తున్నారు. తన ఇంటి ముందు సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని చెప్పారు. ఈ విషయం కోర్టులో ఉందని..అక్కడే తేల్చుకుంటానని లావణ్య అన్నారు. ఒక్క చాన్స్ ఇస్తే కాళ్లు పట్టుకొని రాజ్ తరుణ్ ను క్షమించమని అడుగుతానని చెప్పింది. రాజ్ తరుణ్ పేరెంట్స్ కి కూడా క్షమాపణలు చెప్తానంది. మస్తాన్ సాయి తనను డ్రగ్స్ కేసులో ఇరికించాడని, చెప్పుడు మాటలు విని ఆవేశంలో రాజ్ తరుణ్ పై కేసు పెట్టానని పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. మస్తాన్ రాయి తనతోపాటు- పలువురు యువతులతో అసభ్యంగా ప్రవర్తించాడని, న్యూడ్ వీడియోలు, ఫొటోలు తీసి బెదిరించాడని ఆరోపించింది. వివాదాలకు ఇక ఫుల్ స్టాప్ పెట్టాలని అనుకుంటున్నానని, తన పోరాటం ఇకపై మస్తాన్ సాయిపైనే ఉంటుందని చెప్పింది

## సుప్రీం తదుపరి సీజేఐగా జస్టిజ్ బీఆర్ గవాయ్

మొదటిపేజీ తరువాయి..

ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.

## 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

మొదటిపేజీ తరువాయి..

ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లురాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు వెల్లడించారు.

## ఉర్దూ దేశీయ భాషే..


మొదటిపేజీ తరువాయి..

చేసుకుంటున్నారని కోర్టు తెలిపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్ధాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

## వక్ఫ్ రాజ్యాంగ బద్దతపై సుప్రీం విచారణ

మొదటిపేజీ తరువాయి..

సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్



బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, ఆర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝ, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయంస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.

## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

### సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్16(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు- తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని స్పష్టం చేశారు. సెక్షన్ 179 ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి, సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ స్టేషన్‌కు హాజరయ్యేలా పిలిచే అధికారం కలిగి ఉంటాడు. ఈ నిబంధనల ఆధారంగానే స్మితాకు నోటీసు పంపినట్లు- తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే భాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ చిత్రాన్ని షేర్ చేయడం వల్ల నేరపూరిత చర్యలకు దిగడమేంటన్న ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి.

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

### ఈదురుగాలులతో వానలు పడే అవకాశం

హైదరాబాద్,ఏప్రిల్16(సాక్ష్యం): తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్

### సిబిఐ విచారణ జరిపించాలి
### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్16(సాక్ష్యం): గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్ జరిగిందని బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మొత్తం 21,093 మంది మెయిన్స్ పరీక్ష రాస్తే.. 21,103 మందికి ఫలితాలు ఎలా ఇచ్చారని అన్నారు. ఆ 10 మంది అదనంగా ఎలా వచ్చారని ప్రశ్నించారు. పరీక్ష రాసిన వాళ్ళకంటే ఎక్కువ మందికి రిజల్ట్ ఇస్తారని నిలదీశారు. ఉర్దూ మీడియంలో మొదటగా 9 మంది అని చెప్పి.. తర్వాత 10 అంటున్నారు.. ఒక్కరు ఎలా పెరిగారని క్వశ్చన్ చేశారు. యూపీఎస్సీలో ప్రిలిమ్స్‌కు, మెయిన్స్ కు ఒకేటే హాట్ టికెట్ ఉంటుందని.. మరీ ఇక్కడ ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఎందుకు వేర్వేరుగా హాల్ టికెట్ నెంబర్లు ఇచ్చారన్నారు. కమిషన్లు తీసుకోని ఫలితాలు ఇచ్చారని ఆరోపించారు. 438 సిరీస్‌లో ఉన్న వారందరికీ ఒకే మార్కులు ఎలా వస్తాయన్నారు. కాంగ్రెస్ నేత రాములు నాయక్ కోడలికి మల్టీ జోన్‌లో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. తన కోడలు పరీక్షల కోసం 18 గంటలు చదివిందని రాములు నాయక్ చెప్పారు. ఆయన కోడలు మాత్రం రోజు 5 గంటలు చదివానని చెప్పింది. ఇద్దరిలో ఎవరు చెప్పేది నిజమని ప్రశ్నించారు. కోటి ఉమెన్స్ కాలేజ్‌లో అమ్మాయిలు మాత్రమే పరీక్షా రాశారని.. ఈ సెంటర్లో పక్కా స్కామ్ జరిగిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఫెయిల్ అయ్యిందని.. స్కాములు చేస్తోందని అన్నారు.

## జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారు

### 18 నుంచి 24 వరకు సతీసమేతంగా పర్యటన

న్యూఢిల్లీ,ఏప్రిల్16(సాక్ష్యం): అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనుంది.



అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనల్లో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటు-ంబం దిల్లీ, జైపుర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ భేటీ-కానున్నారు. భారత్- అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 16,(సాక్ష్యం న్యూస్),
రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు .బుధవారం ఐడి ఓసి కార్యాలయ సమావేశ మందిరంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో ఎక్కువ నిడివి కలిగిన జాతీయ రహదారులతో పాటు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రహదారులు ఉన్నాయని తెలిపారు . ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరఫున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో ను ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు.
అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకుగాను ప్రమాద




దృశ్యాల వీడియోలు ,ఫోటోలు ద్వారా ప్రమాదానికి గురైన వారి తల్లిదండ్రులు పడే వేదనను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. రహదారులు వెంట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటుచేసిన పోల్స్ మాదిరిగానే జిల్లావ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,డి సి హెచ్ ఓ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత అధికారులు , తదితరులు, పాల్గొన్నారు.

# అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

### స్వీయ బహిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన
### విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి

వాషింగ్టన్,ఏప్రిల్16(సాక్ష్యం):
అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు.
అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు- చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్దతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు- చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే



తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

## సుప్రీం తీర్పును స్వాగతించిన బీఆర్ఎస్

కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ- మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు- విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు-. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ-కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లు-గా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## పాఠశాల వంటగదిలో విష ప్రయోగం

### 30మంది విద్యార్థులకు తప్పిన ముప్పు
### నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి

ఆదిలాబాద్,ఏప్రిల్16(సాక్ష్యం): ఆదిలాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంక్‌లో దుండగులు పురుగుల మందు కలిపారు. మధ్యాహ్న భోజన సామగ్రిపై కూడా పురుగుల మందులు చల్లారు. బుధవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో పాఠశాలలోని వంట గదికి సిబ్బంది



తాళాలు వేసుకుని వెళ్లారు. సెలవుల అనంతరం పాఠశాలకు వచ్చిన సిబ్బంది వంట చేసేందుకు పాత్రలు కడిగే సమయంలో దుర్వాసన, నురగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది చుట్టుపక్కల చూడగా పురుగుల మందు డబ్బా కనిపించింది. అలాగే తాగు నీటి ట్యాంక్‌లోనూ పురుగుల మందు కలిపినట్లు-గా సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది.. విద్యార్థులను తాగునీటి కుళాయిల వైపు వెళ్లకుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. ఈ ఘటనపై ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సరైన సమయానికి పాఠశాల సిబ్బంది గుర్తించి మధ్యాహ్న భోజనం వండకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ధర్మపురి పాఠశాలలో దాదాపు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా విష ప్రయోగం నుంచి బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఈ ఘటనపై పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు మండిపడుతున్నారు. అసలు స్కూల్ పిల్లలపై విష ప్రయోగం చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని.. చిన్న పిల్లలు ఏం పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చోడలోని ప్రభుత్వ పాఠశాల వంట గదిలోని నీటిలో పురుగుల మందు కలిపిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబ కలహాల కారణంగానే నిందితుడు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఈ నెల 13, 14వ తేదీల్లో సెలవు కావడంతో ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మూసివేశారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చి చూసేసరికి స్కూల్ వంటగదికి వేసిన తాళం పగలగొట్టి ఉండటాన్ని అక్కడి ఉపాధ్యాయురాలు, సిబ్బంది గమనించారు. వంటగదిలో ఉన్న ఒక బకెట్‌లో నీరు తెలుపు రంగులో ఉండటాన్ని వారు గమనించారు. అక్కడి పాత్రలను చూసి అనుమానం వచ్చిన టీచర్ ప్రతిభ.. వెంటనే గ్రామ సర్పంచి, స్థానిక పెద్దలకు సమాచారం ఇచ్చారు. వారు పాఠశాలకు వచ్చి పరిశీలించగా.. నీటిలో పురుగుల మందు కలిపినట్లు గుర్తించారు. ఉపాధ్యాయురాలు ప్రతిభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఇచ్చోడ సీఐ భీమేశ్ పాఠశాలను పరిశీలించి వివరాలు సేకరించారు. ధర్మపురికి చెందిన వ్యక్తిపై అనుమానంతో ఆ దిశగా దర్యాప్తు చేశారు. ధర్మపురి గ్రామానికి చెందిన సోయం కిస్టును పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. తానే పురుగుల మందు కలిపినట్లు- అంగీకరించాడు. నిర్మల్‌లో ఉన్న తన సోదరుడి ఇంటి నుంచి పురుగుల మందు తీసుకొచ్చి.. పాఠశాల వంట గది తాళాన్ని పగలగొట్టి నీటిలో కలిపినట్లు అంగీకరించాడు. కుటుంబ కలహాల కారణంగా గత కొంతకాలంగా నిందితుడు మానసికంగా ఇబ్బందిపడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించాం. తన ఇంట్లో వారిపై ఉన్న కోపంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. నిందితుడిని అరెస్టు చేశాం. అని ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటన వల్ల పాఠశాల విద్యార్థులకు ఎలాంటి అపాయం జరగలేదని ఎస్పీ తెలిపారు.

## సిఎం విజయన్, కుమార్తె వీణలకు నోటీసులు

తిరువనంతపురం,ఏప్రిల్16(సాక్ష్యం): ఎక్సోలాజిక్ మంత్లీ పేమెంట్ కేసుకు సంబంధించి కేరళ సీఎం విజయన్, అతని కుమార్తె వీణా విజయన్ కు కేరళ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్ట్ అజయన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఆధారంగా నోటీసులిచ్చింది. ఈ పిటిషన్ ను ఇంకా కోర్టు ఫైల్ లోకి స్వీకరించనప్పటికీ అంతకుముందే కేసులో ప్రమేయం ఉన్న అన్ని పార్టీలకు నోటీసులు పంపాలని హైకోర్టు ఆదేశించింది. ఇతర ప్రతివాదులుగా అధికారులను చేర్చింది. ఆదాయపు పన్ను శాఖ నివేదిక ఆధారంగా ఈ విషయంపై సీబీఐ దర్యాప్తు జరపాలని అజయన్ పిటిషన్‌లో డిమాండ్ చేశారు. ఈ కేసులో విజిలెన్స్ దర్యాప్తు కోరుతూ గతంలో దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ఇప్పటికే కొట్టివేసింది.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబై 400 051; ఫోన్: 022 4241 0400 , 022 4060 3100; వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: నెం.32-214/1, ప్లాట్ నెం.9, రెండవ అంతస్తు, షాపూర్ నగర్, హైదరాబాద్-500055

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క 8 (6) క్రింద అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

To,

| క్ర. సం | రుణగ్రహీతలు/గ్యారంటర్ల వివరాలు | |
|---|---|---|
| 1. | మహేష్ రెడ్డి గుణపతి S/o. చంద్రశేఖర్, వయస్సు సుమారు 54 సంవత్సరాలు, Occ: వ్యాపారం, O/o. మహేంద్ర స్టీల్ ట్రేడర్స్ & అయ్యప్ప కన్‌స్ట్రక్షన్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట R/O. H.No. 7-1-25/A, ఫ్లాట్.నెం. 304, బి బ్లాక్, ఇంపీరియల్ ప్రెస్టేజ్, నీలా నగర్, బేగంపేట్ హైదరాబాద్ - 500016. ఫోన్: 9694875076. | రుణగ్రహీత |
| 2. | గుణపతి హిమ బిందు W/o. మహేష్ రెడ్డి, వయస్సు సుమారు 58 సంవత్సరాలు, Occ: డాక్టర్, O/o.. కిమ్స్ హాస్పిటల్, సికింద్రాబాద్ R/O. H.No. 7-1-25/A, ఫ్లాట్.నెం. 304, బి బ్లాక్, ఇంపీరియల్ ప్రెస్టేజ్, నీలా నగర్, బేగంపేట్ హైదరాబాద్ - 500016. ఫోన్: 9394766793. | సహరుణగ్రహీత/ గ్యారంటర్ |
| 3. | దేశిది మహేందర్ రెడ్డి S/o. నారాయణ రెడ్డి, వయస్సు సుమారు 58 సంవత్సరాలు, Occ: వ్యాపారం, O/o. మహేంద్ర స్టీల్ ట్రేడర్స్, మాదాపూర్, R/O. H.No. 9-7-154/2/Gf, ఈస్ట్ మారుతీ నగర్, రోడ్ నెం.4, చంపాపేట్, హైదరాబాద్ -500059 ఫోన్: 9949997518. | గ్యారంటర్ |

**విషయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి BLNGRTF1607290005 ఖాతాలో మహేష్ రెడ్డి గుణపాటి (రుణగ్రహీత)కి చెందిన ఆస్తిని అమ్మడం.** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బాలానగర్ - బ్రాంచ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ 03.05.2023 తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసును జారీ చేశారు, అందులో నిర్దేశించిన వ్యవధిలోపు **రూ. 79,33,676/-** (రూపాయలు డెబ్బై తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల డెబ్బై ఆరు మాత్రమే) చెల్లించాలని మిమ్మల్ని కోరడం జరిగింది. నిర్ణీత వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి **15.09.2023**న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద స్థిరాస్తులను సింబాలిక్ పొజిషన్ చేసుకున్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి **06.03.2025**న ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలను మీకు విడిగా తెలియజేస్తారు.

అందువల్ల, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి చెల్లిస్తే, ఆస్తి అమ్మకానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

**ఆస్తి షెడ్యూల్:** (ఆస్తి హోల్డర్ పేరు మహేష్ రెడ్డి గుణపాటి 30.07.2016 తేదీ నాటి తనఖా దస్తావేజు (ఎస్ఆర్ నగర్)లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క ఫైల్‌లో డాక్యుమెంట్ నెం.1489/2016గా నమోదు చేయబడింది)

హైదరాబాద్‌లోని పంజాగుట్టలోని ద్వారకాపురి కాలనీలో ఉన్న సర్వే నం. ప్లాట్ నం.సి కింద, మున్సిపల్ నెం. 6-3-347/12/C ప్రాంగణంలో, "సంధ్యా ఎన్‌క్లేవ్"లోని 4వ అంతస్తులోని ఉన్న ఫ్లాట్ నెం. 401 లోని 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫిట్టింగ్, ఫిక్చర్లు మరియు ఇన్‌స్టాలేషన్‌లు, విద్యుత్, నీరు మరియు డ్రైనేజీ కనెక్షన్‌లతో కూడిన సాధారణ ప్రాంతాలు మరియు 80 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఒక ఓపెన్ కార్ పార్కింగ్ స్థలం, 720 చదరపు గజాలలో 36 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో సహా అన్నీ, **సరిహద్దులుగా:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 402, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై.

గమనిక: చెన్నైలోని NCLT ఆదేశం ప్రకారం **"శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"** ను **"శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"** తో విలీనం చేసినట్లు సమాచారం. తదనంతరం **"శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరు 30.11.2022 నుండి **"శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"** గా మార్చబడింది, దీని ప్రకారం 30-11-2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా అమలులోకి వస్తుంది.

తేది: 17-04-2025
ప్రదేశం: బాలానగర్

**సం/- అధీకృత అధికారి,**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

# సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
గురువారం, 17 ఏప్రిల్ 2025



## శ్రీ విశ్వాసు నామ సంవత్సరంలో పెళ్లి ముహూర్తాలు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

ప్రతి ఒక్కరి జీవితంలో పెళ్లి చాలా ముఖ్యమైనది. వివాహ బంధంతో ఒకటైన ఇద్దరు వ్యక్తులు చివరి వరకు జంటగా జీవనం సాగిస్తారు. పెళ్లితో రెండు కుటుంబాల మధ్య బంధం ఏర్పడుతుంది. జీవిత పయనంలో రెండు కుటుంబాలు కలిసి ఆనందంగా గడుపుతుంటారు. పెళ్లి అంటేనే ఇద్దరు వ్యక్తులు, రెండు కుటుంబాలకు సంబంధించి ముఖ్యమైన అంశం



కాబట్టి హిందూ మతంలో చాలా ప్రాధాన్యతనిస్తారు. అందుకే పెళ్లి చేయాలంటే.. పెద్దలు మంచి రోజులు ఎప్పుడున్నాయో అని వేచి చూస్తారు. పెళ్లి చేసే ముందు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ.. జ్యోతిష్యులను కలిసి మంచి ముహూర్తాలు తెలుసుకుంటారు. ఈ క్రమంలో గ్రహాలు, నక్షత్రాలు అనుకూలంగా ఉన్నాయా? లేదా? అని ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ తరుణంలో పెళ్లిళ్ల కోసం ఎదురు చూస్తున్న వారికి శుభవార్త అందింది. ఈ వేసవి కాలంలో శుభకార్యాల ఘడియలు వచ్చేశాయి. ఈ ఏడాది మంచి ముహుర్తాల వివరాలు ఇక్కడ తెలుసుకుందాం. జూన్ 8 వరకు పెళ్లి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు తెలిపారు. ఏప్రిల్ 16, 18, 20, 21, 23, 30, మే 1,3, 4, 8, 9, 10, 11, 14, 16, 18, 19, 21, 23, 24, 30 జూన్ 2, 4, 5, 6, 7, 8 తేదీల్లో మంచి రోజులు ఉన్నాయన్నారు. ఇక పోతే.. జూన్ 11 నుంచి జూలై 12 వరకు ఆషాఢమాసంలో ముహుర్తాలు లేవని.. మళ్లీ జూలై 25 నుంచి శ్రావణమాసంలో మంచి రోజులు ఉన్నాయన్నారు. కాగా ఈ నెల(ఏప్రిల్) 30వ తేదీన అక్షయ తృతీయ సందర్భంగా వేల పెళ్లిళ్లు జరిగే అవకాశం ఉందని పురోహితులు అంచనా వేస్తున్నారు. ఇక ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మంచి ముహూర్తాలు అధికంగా ఉండటంతో తెలుగింట వివాహ వేడుకలకు సిద్ధం అవుతున్నారు.

## బస్టాండ్ లో త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను ఏర్పాటు చేసిన రాణా

నర్సంపేట ఏప్రిల్ 16 ( సాక్ష్యం న్యూస్ ) :





వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్ టీసీ బస్టాండ్ లో త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను తల్లి గారైన గోగుల జయశ్రీ జ్ఞాపకార్ధంగా బీజెపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఆర్ టీ సి బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మాతృమూర్తి గోగుల జయశ్రీ జ్ఞాపకార్ధంగా నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను బహుకరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆర్ టీ సి డీఎం కే.ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా కొనసాగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :



ఈ నెల 27 న వరంగల్ హన్మకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ , ఎర్రబెల్లి దయాకర్ రావు , ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ , మాజీ కార్పొరేషన్ చైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, గ్యాదరి బాలమల్లు, నాగుర్ల వేంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇతర బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కలిసి పరిశీలించారు.

## భూ భారతి చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి :కలెక్టర్

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం 16 ఏప్రిల్:

భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు భూభారతి చట్టం, జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణ తీరు పై అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి లో.. హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. అలాగే జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు ండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ఈ



పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు ఆర్ధిక చేయూతను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే దొంతి చిత్రపటాలకు పాలాభిషేకం

నర్సంపేట ఏప్రిల్ 16 (సాక్ష్యం న్యూస్ ) :

మహిళలకు ఆర్థిక చేయూతను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ రెడ్డిలు అన్నారు. మహిళ సంఘాలు తీసుకున్న రుణాలకు చెల్లించిన వడ్డీని తిరిగి 2 కోట్ల 60,03,867 రూపాయలు అందించడమే గాక బస్ కొనుగోలుకు రూ30 లక్షలు గ్రాంటు అందించినందుకుగాను మహిళ పొదుపు సంఘాల అద్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు గాను చెల్లించిన వడ్డీని ప్రభుత్వము నుండి మొదటి విడతగా డిసెంబర్ 2023 నుండి మార్చి 2024 వరకు 699 సంఘాలకు 72 ,99,343 రూపాయలు,

రెండవ విడతలో ఏప్రిల్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు, 767 సంఘాలకు 1,87,04,524 రూపాయలు వడ్డీ ని ప్రభుత్వం మంజూరి చేయడం జరిగింది. మొత్తం 2,60,03,867 రూపాయలు మంజూరి



చేయడం జరిగింది.

మండల సమాఖ్య కు ఒక బస్ కొనుగోలు చేయుటకు 30 లక్షల రూపాయలు గ్రాంట్ గా ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వము మహిళా సంఘాలకు ఇట్టి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను మరియు సంఘాలకు,సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నందుకు గాను ఖానాపురం చైతన్య మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులు ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి , నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల సమాఖ్య అధ్యక్షురాలు పోలోజు కవిత , కోశాధికారి పరిటాల కృష్ణకుమారి , ఏపీఎం కందిక సుధాకర్ , సీసీలు నూర్ ఉన్నిసా బేగం , కరుణా గ్రామపంచాయతీ సెక్రటరీ సుప్రజ , తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవసేవ చలివేంద్రాం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏప్రిల్ 16 (సాక్ష్యం న్యూస్)

కంటోన్మెంట్ వార్డు 1, బోయిన్ పల్లి చౌరస్తా లో కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్ ఏర్పాటు చేసిన మంచినీటి క్యాంప్ ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. మండు వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన చల్లని నీరు అందిస్తూ ప్రజల దాహం తీరుస్తున్న నాయకులను ఎమ్మెల్యే అభినందించారు.



మానవ సేవే మాధవ సేవ అని అన్ని కులాలు అన్ని మతాల కన్నా మానవత్వమే గొప్పదని నమ్మి తాను స్వయంగా శ్రీ గణేష్ ఫౌండేషన్ పేరుతో ఎన్నో చలివేంద్రాలను ఏర్పాటు చేసానని, తనను ఆదర్శంగా తీసుకొని కంటోన్మెంట్ వ్యాప్తంగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. మరింత మంది ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## బీఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

నర్సంపేట ఏప్రిల్ 16( సాక్ష్యం న్యూస్ ) :

బీఆర్ఎస్ నిర్వహించబోయే రజతోత్సవ సభకు గులాబీ దండుగా కదులుదాం కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మండల కేంద్రంలో గులాబీ జెండా






ఎగరవేయాలని అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నిర్వహించే రజతోత్సవ సభ కోసం స్థానిక మాజీ ఎంపీటీసీ బోడ పూలు నాయక్ 2000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అజహర్ సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ పార్టీ నాయకులు వేజల్ల కిషన్ రావు , తరాల శ్రీనివాస్ , మర్రి రామస్వామి , రాగం సత్యం , కుందనపల్లి సుధాకర్ , కామని ప్రకాష్ , తూనం నాగరాజు , రెడ్డి నాగార్జున రెడ్డి , బోడ పూలు నాయక్ , బొప్పిడి పూర్ణచంద్రరావు , వేములపల్లి కృష్ణారావు , ఉప్పు రాజు , తరాల నరేష్ , గంగాపురం రాజు, యాకయ్య , వల్లెపు శ్రీనివాస్ , చెన్నూరు సత్యం , గొల్లపూడి శివప్రసాద్, నజీర్, గులాం మహ్మద్ , మర్రి రామస్వామి , రాగం సత్యం, వడ్డె రాజశేఖర్ , దుర్సోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని బీఆర్ ఎస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య , మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఖానాపురం మండల కేంద్రంలో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించి, స్థానిక పార్టీ నాయకులతో పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని కూల్చడానికి ఆ పార్టీ ఎమ్మెల్యేలే కుతంత్రాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఖానాపురం

## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనుల పురోగతి గురించి కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జంక్షన్



నిర్మాణానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనులు దాదాపు 80 శాతం వరకు పూర్తయ్యాయని మిగతా పనులను పది రోజుల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫౌంటెన్ నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటు, శిల్పాలు, విద్యుత్ లైట్లు, హై మాస్ట్ లైట్లు, సైన్ బోర్డులు, జిబ్రా క్రాసింగ్ ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. బస్టాండ్ ప్రాంగణం, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటు బాగుందని, విజయవంతంగా క్యాంటీన్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనుల గురించి అధికారులకు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ , ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వరంలో వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :

జనగామ పట్టణానికి చెందిన సంతోష్ గారి పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున పసరమడ్ల లోని అతిథి స్వగృహం చిన్న పిల్లల ఆశ్రమం వద్ద రోడ్డ వెంకటేష్ చిన్న పిల్లల మధ్య కేక్ కట్ చేసి అరటిపండ్లు మరియు బిస్కెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించి తన మిత్రుడిని స్మరించుకోవడం జరిగింది.



జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ సంతోష్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మ ఫౌండేషన్ టీం తరఫున సహాయం ఎంత అనే కాకుండా అనాథ బాల బాలికల మధ్య జరుపుకోవడం వాళ్ళ మధ్యలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి బర్త్డే జరుపుకోవడం ఇప్పుడు ఉన్న యువతకు స్ఫూర్తిదాయకం బావి భారత పౌరులకు నేనున్నానని అండగా నిలబడి వారి మధ్యలో జరుపుకోవడం చాలా మంచి కార్యక్రమం ఇలాంటి కార్యక్రమాలు యువత ప్రజ లు ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ మీ అమ్మ ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తిక్, బొల్లం రాకేష్, విక్కీ,మరియు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎండబ్ల్యూ.ఎస్ అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించిన కాలనీవాసులు

అల్వాల్ ఏప్రిల్ 16 (సాక్ష్యం న్యూస్)

ఓల్డ్ అల్వాల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ లో మెయిన్ రోడ్డు పైన ఉన్న కొన్ని ఇళ్లల్లోనికి మంచినీరు గత 15 రోజుల నుండి రావడం లేదు. మంచి నీటి పైప్ లైన్ లో డ్రైనేజీ వాటర్ పైప్ లైన్ లో కలుస్తున్నందున హెచ్ఎం డబ్ల్యూఎస్ వారు నీటి సరఫరాను ఆఫ్ చేశారు. దాని



కారణంగా కొన్ని ఇళ్లల్లో కి నల్ల నీరు రావడం లేదు.

నీళ్లు రాక కొన్ని నివాసాల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే మంచినీరు సరఫరా చేయలని కోరడం జరిగినది. హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అల్వాల్ వాటర్ సప్లై మేనేజర్ కృష్ణమాచారి, సహాయ అధికారి శేఖర్, వచ్చి పర్యవేక్షణ చేసి వెళ్లారు. హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి జనరల్ మేనేజర్ సునీల్ సైనిక్ పూర్ కి వినతిపత్రం సమర్పించారు. స్పందించి అధికారులు తొందరలోనే నీటి సరఫరా చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వరరావు, కాలనీ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, సాయిరాం గౌడ్, శివ, శరణప్ప, నారాయణ, సిద్ధిరాం రెడ్డి, లింగారెడ్డి, సీతారామయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

ఈ నెల 21న పాలకుర్తిలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్



మేళా జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో మెగా జాబ్ మేళా నిర్వహించబడును. నియోజకవర్గంలోని యువతి, యువకులకు ఉద్యోగాల కల్పనకు ఈ నెల 21న (సోమవారం) రోజున ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహించబడును. ఈ జాబ్ మేళా కు 100 కీ పైగా కంపెనీలు రానుండగా 5 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు, కనీస వేతనం రూ 15000 వేలు ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులు. మరిన్ని వివరాలకు 8978790201 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫినిటీ మాల్ లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

**హాజరైన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

శేరిలింగంపల్లి సాక్ష్యం : చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్



ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంది. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడు కొమురయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చిన్ననాటి మిత్రులు.!!

సాక్ష్యం న్యూస్, శివంపేట:

శివంపేట మండల కేంద్రంలోని పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన గుండ కొమరయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు పూర్వ విద్యార్థులు గుండ కొమురయ్య కుటుంబానికి 27,000 మిత్రుని కుటుంబానికి అందజేశారు



చిన్ననాటి మిత్రులు కాముని అనిల్ కుమార్, వడ్ల వీరేశం చారి, దొంతి నారాయణ గౌడ్, రేవు యాదగిరి, ఆంజనేయులు. మరియు చిన్ననాటి మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు.

## సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం 16 ఏప్రిల్:



క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన, పరిశుభ్రతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలు కావాలని దీనికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లిలోని సమీకృత బాలికల వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 105 ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో శుభ్రతలో రాజీ పడకుండా నాణ్యతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలవుతుందని, కౌడిపల్లి బాలికల వసతి గృహంలో మొన్న జరిగిన సంఘటన పై స్పందించడం జరిగిందన్నారు. అస్వస్థతకు గురైన బాలికలను వసతి గృహంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చికిత్సలు అందించడం జరిగిందని వివరించారు. , ఎవరికి ఎటువంటి అపాయం లేదని వివరించారు. ఈ సంఘటనపై కలెక్టర్ స్వయంగా వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది ప్రస్తుత సౌకర్యాలు పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ స్వయంగా మొబైల్ నెంబర్ విద్యార్థినిలకు అందించి ఎటువంటి సమస్య ఉన్న తనకు కాల్ చేయాలని చెప్పడం జరిగింది. జిల్లాలో ఇకముందు సంక్షేమ పాఠశాలలు వసతిగృహాల్లో ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేటట్లు వార్డెన్లకు ఆదేశించడం జరిగిందన్నారు విద్యార్థినిలు అస్వస్థత సంఘటనపై దర్యాప్తు ముమ్మరం చేయడం జరిగిందని



నివేదికల ఆధారంగా బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజాసేవ కర్తవ్యం గా ఉద్యోగులు తమ విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి , పిల్లలకు ఉన్నత విలువలతో కూడిన విద్యా బోధన, అందించాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## చలించిన హృదయం.. అందించెను దాతృత్వం

మానవత్వం చాటుకున్న మరిపెడ ఎస్సై సతీష్

రోడ్డు ప్రమాదంలో ఇంటికే పరిమితమైన వ్యక్తికి రూ. 5వేల ఆర్థిక చేయూత

కుటుంబ పెద్ద ఇంటికే పరిమితమవటంతో ఆర్థికంగా నలిగిన కుటుంబం

ఆపన్న హస్తాల కోసం ఎదురు చూపు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 సాక్ష్యం న్యూస్



రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం.. రోజు కూలికి వెళ్తే గాని గడవని ఇల్లు.. వారిద్దరూ వారికి ఇద్దరు పిల్లలు.. ఇంతలో పెద్ద విషాదం.. పనికి వెళ్తూ ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యారు. కుటుంబం అంతా ఆధారపడిన వ్యక్తి ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఇల్లు గడవలేని దీనస్థితి వారిది.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బోట్య తండా కు చెందిన ధరంసోత్ నవీన్ వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడుఈ క్రమంలోనే పనికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురై అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. కానీ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మతిస్థిమితం సరిగా లేక బయటికి వెళ్లి పని చేయలేని పరిస్థితి. ఇంటి వద్ద ఉండటంతో నవీన్ భార్య కూడా భర్త వద్దకు చూసుకోవాలిగా పరిస్థితి. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోతుంది. లిఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా ఇంటికి వెళ్లిన మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ కుమార్ నవిన్ దీనస్థితిని చూసి చలించి పోయారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం అని తెలపడంతో తన వంతు సహాయంగా రూ.5000 నవీన్ కుటుంబానికి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, నవీన్ కోలుకునే వరకు చేయూత అందించాల్సిందిగా తండావాసులు కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం అమలు

వేసవి త్రాగునీరు సరఫర యాక్షన్ ప్లాన్ పై ప్రత్యేక అధికారుల సమావేశాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 సాక్ష్యం న్యూస్"

ప్రభుత్వ సూచనలు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని అన్ని మండలల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ముందస్తు సమ్మర్ యాక్షన్ ప్లాన్ త్రాగునీరు సరఫరా, రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండలాల వారిగా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ విస్తరణ అధికారులు, తహసిల్దార్స్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు గ్రామీణ మంచినీటి సరఫరా, విద్యుత్, సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యేక అధికారులు మండల కార్యాలయాలలో సమావేశాలు ఈ రోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలు దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వ సూచనలు ప్రకారం అధికారులు వ్యవహరించాలని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలనీ, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పంచాయతీరాజ్ ,మిషన్ భగీరథ ,మున్సిపల్, తదితర సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలన్నారు. స్థానిక త్రాగునీటి వనరులను సంరక్షించాలని ఎట్టి పరిస్థితుల్లో




త్రాగునీరు వృధా చేయకుండా ముందస్తు ప్రణాళికలు ప్రకారం ఉండాలని సూచించారు. జిల్లాలోని మున్సిపల్ పరిధి, (1320) హ్యాబిటేషన్స్ లలో త్రాగునీరు ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లికుదురు మండలం ప్రత్యేక అధికారి జి.మరియన్న, డోర్నకల్ మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, మరిపెడ మండలం ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, నరసింహుల పేట మండలం ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్, కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తొర్రూరు మండల ప్రత్యేక అధికారి ఏడీఏ , దంతాలపల్లి మండల ప్రత్యేక అధికారి వీరన్న, తదితర జిల్లా అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించారు.

## మహాలక్ష్మి ట్రేడర్స్ లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్, సొత్తు స్వాదీనం.

వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 సాక్ష్యం న్యూస్:

ఏప్రిల్ 8వతేదీన అర్ధ రాత్రి సమయంలో కేసముద్రం మెయిన్ రోడ్ లోని ఏ మార్ట్ పక్కన గల మహాలక్ష్మిట్రేడర్స్ కంపెనీలోదొంగతనం జరగగా. అట్టి విషయంలో ఈరోజు ఉదయం బోడమంచ్యతండ సమీపంలో వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో దొంగతనం చేసిన నేరస్తుడు గుగులోతు నవీన్ %o/శీ% నాందేవ్(22) %తీ/శీ% రతిరాంతండ, నెల్లికుదురు మండలం అను వ్యక్తిని పట్టుకొని అతని నుండి ఐదులక్షల రూపాయలకు పైగా నగదు, కొత్త పల్సర్ బైక్, రెండు బంగారం రింగులు, ఒక వెండి బ్రాస్లెట్, ఒక మొబైల్ ఫోను స్వాధీనపరచుకొని అట్టి దొంగను ఈరోజు రిమాండ్ కు తరలించడం జరుగుతుందని డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు.

ఈ...దొంగతనం కేసు విషయంలో ప్రతిభ కనబరిచిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, రూరల్ సిఐ సర్వయ్య, సిసిఎస్ సిఐ హోతిరం, సీసిఎస్ ఎస్ఐ తహేర్ బాబా, కేసముద్రం ఎస్ఐ మురళీధర్, కరుణాకర్, రాం చందర్, కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు



## సామాన్యుడి ఇంట్లో మంత్రి సహపంక్తి భోజనం

ఆర్మూర్ సాక్ష్యం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా పేదలకు పంపిణీ చేసిన సన్న బియ్యంతో భోజనం చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి లోని తవ్వన్న కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి తో పాటు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ అందాన్, ఆర్డీవో రాజా గౌడ్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల ఇంచార్జిలు పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ముత్యాల సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు, స్థానిక నాయకులు తవ్వన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమం పేదోడి వరకు చేరుతోందో లేదో స్వయంగా వెళ్లి చూడాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో పేదల ఇంట్లో భోజనం చేసే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమం, పథకాలు పేదలకు చేరేవరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు పనిచేయాలని మంత్రి సూచించారు. ఉమ్మడి కుటుంబంలో భోజనం చేయడం చాలా సంతోషం కలిగించిందని సుమారు ఈ ఉమ్మడి కుటుంబంలో 70 మంది నివసిస్తున్నారని ఆయన చెప్పడం జరిగింది. ఉమ్మడి కుటుంబాలు ఉండడం వలన అందరూ సంతోషంగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు కాశీరాం, రవి గౌడ్, ఆకుల రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖందేశ్ శ్రీను, జితేందర్, శ్యామ్ గౌడ్, గంగాధర్, వెంకట్రాం రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

ఏటూరు నాగారం ఏప్రిల్ 16 (సాక్ష్యం న్యూస్)

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోత్సవాల నడుమ





ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా, ఏటూరునాగారం మండల కేంద్రం లోని అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దాన సరి సూర్య.ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,మండల అధ్యక్షులు చిటమట రఘు,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికారి ప్రతినిధి ముక్కెర లాలయ్య,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, నాయకులు గంపల శివ.తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హెలి కాప్టర్ వ్యవహారం

### పైలెట్, కో పైలట్ల విచారణ

అనంతపురం,ఏప్రిల్16(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలో హెలికాప్టర్ వివాదంలో ఏపీ పోలీసులు చాలా సీరియస్‌గా ముందుకెళ్తున్నారు. జగన్.. పాపిరెడ్డిపల్లి పర్యటనలో జనం పెద్దఎత్తున దూసుకురావడంతో హెలికాప్టర్ దెబ్బతింది. దీంతో వీఐపీని అందులో తీసుకెళ్లలేమని పైలట్లు చెప్పారు. దీంతో జగన్ రోడ్డు మార్గాన బెంగళూరుకు వెళ్లారు. అయితే, ఇందులో నిజానిజాలెంత అనే దానిపై విచారణ చేపట్టారు. ఈ అంశంపై విచారణకు రావాలని పైలట్ అనిల్ కుమార్, కో పైలట్ శ్రేయస్ జైన్ కు నోటీసులు ఇచ్చారు. పోలీసుల నోటీసుల మేరకు బుధవారం చెన్నేకొత్తపల్లి పోలీసుల ఎదుట కోపైలట్ శ్రేయస్ జైన్ హాజరయ్యారు. కో పైలట్ ని డీఎస్పీ , సీఐలు సుదీర్ఘంగా విచారించారు. సుమారు 3 గంటల పాటు-.. 100 ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. కుట్ర కోణం గురించి లోతుగా ఆరాతీశారు. టూవే బుకింగ్ చేసుకున్న సమయంలో హెలికాప్టర్ కు అర్ధాంతరంగా ఎందుకు ఫ్లై చేశారన్న కోణంలో ప్రశ్నలు అడిగినట్టు- తెలుస్తోంది. అయితే మెయిన్ పైలట్ ను విచారణకు పిలిచే యోచనలో ఉన్నట్టు- సమాచారం. రేపు పైలట్ అనిల్ కుమార్ కు నోటీ-సులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. పైలట్ అనిల్ కుమార్ తో పాటు థర్డ్ పార్టీ టికెటింగ్ ఏజెన్సీ చిప్పన్ ఏవియేషన్ కంపెనీ కి కూడా నోటీ-సులు ఇస్తారని పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రజల వల్ల హెలికాప్టర్ దెబ్బతిందా? లేకపోతే ఇక వేరే కారణమని ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు ఆరా తీసినట్టు- సమాచారం. చాపర్ అర్ధాంతరంగా వెనక్కి వెళ్లడంపై కో పైలట్ చెప్పిన అంశాలను రికార్డ్ చేశారు. ఏ నిబంధన ప్రకారం అలా వెళ్లాల్సి వచ్చిందో వివరణ కోరారు. ఃఊర లిస్ట్ ప్రకారం వెళ్లినట్లు- పోలీసులకు సమాధానం ఇచ్చిన కో పైలట్.. ప్యాసింజర్ సైడ్ విండో క్రాక్ ఇవ్వడంపై కూడా వివరాలు తెలుసుకున్నారు. విచారణ మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు. అయితే ఈ వ్యవహారం ఇంకా ఎంత దూరం వెళ్తుందన్నది చూడాలి.. మరోవైపు.. దీనిపై రాజకీయ ఆరోపణలు, విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి..

## కాకానికి వరుస షాక్‌లో ప్రధాన అనుచరులు టిడిపిలో చేరిక

నెల్లూరు,ఏప్రిల్16(సాక్ష్యం): ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మాజీమంత్రి కాకాణికి వరుసగా షాక్ మీద షాక్‌లు తుగులుతున్నాయి. ఆయన కేసుల్లో ఇరుక్కుని పరారీలో ఉండడంతో ఆయన అనుచరులు టిడిపిలో చేరుతున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తానికి మొత్తంగా ఖాళీ అవుతోంది. ఈ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.. దగ్గర దగ్గర నెలరోజులుగా పరారీలో ఉన్నారు. అతడి కోసం జిల్లా పోలీసులు గాలిస్తున్నారు. ఆ క్రమంలో హైదరాబాద్,బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి కాకాణి కోసం జల్లెడ పడుతున్నారు. అందులోభాగంగా అతడి బంధువులు, స్నేహితుల నివాసాలపై నిఘాను సైతం పెంచారు. ఇక అతడు దేశం విడిచి వెళ్లకొండ లూక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు.దీంతో కుటు-ంబ సభ్యులతో ఫోనులో కూడా అందుబాటు-లో లేకుండా కాకాణి తప్పించుకొని తిరుగుతూన్నార. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణిపై వైసీపీ లీడర్ నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరిలో నమ్మకం సన్నగల్లితొంది. దాంతో ఆ పార్టీకి చెందిన వారంతా వైసీపీకి గుడ్ బై చెప్పేసి.. టీడీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఆ క్రమంలో వైసీపీ సీనియర్ నేత అక్కెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 40 కుటుంబాల వారు.. టీడీపీలో బుధవారం చేరారు. వారిలో ముఖ్య నేతలు.. పెదమల్లు శ్రీనివాసులు రెడ్డి,శేషారెడ్డి,రమణారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వారిందరికి స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. పార్టీ కండువాలు కప్పి సాధరంగా టీ-డీపీలోకి ఆహ్వానించారు. దీంతో కాకాణికి దెబ్బ మీద దెబ్బ తగులుతోందనే ఓ చర్చ అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో సాగుతోంది. ఎందుకంటే.. ఇప్పటికే ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పాడి.. కాకాణిని గాలిస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని కేడరంతా గంపగుత్తగా టీడీపీలో చేరిపోతోంది.

## ఎపి ఫైబర్ నెట్ ప్రక్షాళన

### తిష్టవేసుకున్న 500 మందిఉద్యోగుల తొలగింపు

అమరావతి,ఏప్రిల్16 : ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పులో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు-అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## తిరుపతి గోశాలను సందర్శించిన నారాయణ

తిరుపతి,ఏప్రిల్16(సాక్ష్యం): టీటీడీకి చెందిన ఎస్వీ గోశాలలలో వందలాది గోవులు మృతిచెందాయంటూ వైసీపీ నేతలు చేసిన ఆరోపణలపై దుమారం రేగింది.. అలాంటి ఏమీ లేదంటూ.. అదంతా తప్పుడు ప్రచారమేనంటూ టీటీడీ కొట్టిపారేసింది.. అయితే, క్షేత్రస్థాయిలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పరిశీలనకు వెళ్లారు.. తిరుపతిలోని ఎస్వీ గోశాలను పరిశీలించిన ఆయన.. గోవుల ఆరోగ్య పరిస్థితులు, గోవులకు అందుతున్న దాణాపై ఆరా తీశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. టిటిడి గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం ఎక్కడా లేదు, గోవులకు కావాల్సినంత దాణా ఉందని వెల్లడించారు.. ప్రతినిత్యం గోవుల ఆరోగ్యాన్ని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు.. గోవులు పుష్టిగా ఆరోగ్యంగా ఉన్నాయని తెలిపారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి.. హరినాథరెడ్డిని సస్పెండ్ చేయడం కాదు విధుల నుంచి తొలగించాలని సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు.. గతంలో గోవులకు పురుగుల దాణా పెట్టడం దారుణం అన్నారు.. కమిషన్ల కోసం హరినాథరెడ్డి గోవులను విక్రయించారు.. టైం స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి హరినాథరెడ్డి కమిషన్లు తీసుకునేవారు అంటూ ఆరోపణలు గుప్పించారు.. మరోవైపు.. తిరుపతి విమానాశ్రయంలో శ్రీవాణి టిక్కెట్లను అందిస్తుండడం శుభపరిణామంగా పేర్కొన్నారు. మూడు నెలలుగా శ్రీవాణి టిక్కెట్ల సంఖ్యను పెంచడాన్ని స్వాగతిస్తున్నాను అన్నారు.. అయితే, గోశాలను వైసీపీ రాజకీయలబ్ధి కోసం వాడుకోవడం కరెక్ట్ కాదు, టీటీడీని అప్రతిష్టపాలు చేయవద్దు అని నారాయణ విజ్ఞప్తి చేశారు .

# రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది

**ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి**
**గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప**
**అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం**
**అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**
**16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ**

అమరావతి,ఏప్రిల్16(సాక్ష్యం): రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్-2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల




కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

# 30న అప్పన్న చందనోత్సవం

### కుటుంబ సమేతంగా చంద్రబాబు హాజరు
### స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం

విశాఖపట్నం,ఏప్రిల్16(సాక్ష్యం): సింహాచలం దేవాలయంలో 30న చందనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు-దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా రానున్నట్లు ఆయన తెలిపారు.

వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆలయాలను పట్టించుకోలేదని, చందనోత్సవానికి ఈసారి చిన్న పొరపాటు-కూడా జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవం ఏర్పాట్లపై ముగ్గురు మంత్రులు, అధికారులతో మంత్రి ఆనం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ ఏర్పాట్లు-, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. 30న జరగనున్న చందనోత్సవానికి సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా హాజరవుతారు. ప్రభుత్వం తరఫున ఆయన పట్టు-వస్త్రాలు సమర్పించనున్నారు. చందనోత్సవాన్ని ఈ సంవత్సరం కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహించబోతుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఉదయం 5 గంటల



నుంచి సాయంత్రం 7 గంటల లోపు క్యూలైన్లో ఉన్న భక్తులందరికీ స్వామివారి దర్శనం కల్పిస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులు 30 శాతం పెరిగారు. చాలా వాటిని రాష్ట్ర పండగలుగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో చాలా తప్పిదాలు జరిగాయి. ఆలయాల అంతరాలయంలోకి వెళ్లి మరీ కొంతమంది వీడియోలు తీసుకున్న ఘటనలు ఎన్నో జరిగాయి. ఇలా అంతరాలయంలో వీడియోలు తీయటం చాలా అరిష్టం. ఇలాంటి చేష్టలు వైసీపీ వాళ్లకే చెల్లుతాయి. ఈసారి చందనోత్సవంలో స్వామివారి దర్శనానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లు అనుమతించడం లేదని మంత్రి స్పష్టం చేశారు.

# పోర్న్‌సైట్లకు అశ్లీల వీడియోల సరఫరా

### అమ్మాయిలను ట్రాప్ చేసి వీడియోల చిత్రీకరణ
### గుంతకల్లు కేంద్రంగా ముగ్గురు వ్యాపారం
### గుట్టురట్టు చేసిన ఎస్‌వోటి పోలీసులు

గుంటూరు,ఏప్రిల్16(సాక్ష్యం): అశ్లీల వెబ్‌సైట్లకు వీడియోలు సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు- 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ముగ్గురు నిందితులను గుంటూరులో పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. అశ్లీల వెబ్‌సైట్లకు నిందితులు వీడియోలను అందిస్తున్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. గుంతకల్లుకు చెందిన లూయిస్ కాల్ సెంటర్ నడుపుతూ అక్కడ పనిచేస్తున్న వారితో బలవంతంగా అశ్లీల వీడియోలు చిత్రీకరిస్తున్నాడు. వాటిని నిషేధిత వెబ్‌సైట్లకు విక్రయిస్తున్నాడు. సైప్రస్ దేశానికి చెందిన సైట్ నిర్వాహకులు ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తున్నారు. లూయిస్‌తో పాటు- శ్రీకాకుళానికి చెందిన గణేశ్, జ్యోత్స్నలను అరెస్ట్ చేశాంఅని రవికృష్ణ తెలిపారు. అమ్మాయిలను ట్రాప్ చేసి ముగ్గులోకి దింపేవారు... అమ్మాయిల న్యూడ్ వీడియోలను బ్యాన్ చేసిన పోర్న్ వెబ్ సైట్లకు అమ్ముకుంటూ లక్షలకు లక్షలు సంపాదించేవారు... ఇలాంటి ఓ దుర్మార్గపు గ్యాంగ్ ఆట కట్టించారు సైబర్ సెక్యూరిటీ పోలీసులు.పల్లె గణేష్, తులగపు జ్యోత్స్నది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. ఉద్యోగం కోసం బెగళూరు వెళ్లారు. వీరికి అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన లూయిస్ తో పరిచయం ఏర్పడింది. లూయిస్ గుంతకల్లులో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురూ కలిసి ఈజీగా డబ్బు సంపాదించడంపై దృష్టిపెట్టారు. పోర్న్ వెబ్ సైట్లకు అమ్మాయిల వీడియోలు అమ్మితే భారీగా డబ్బులు వస్తాయని భావించారు. అంతే అప్పటినుంచి అమాయక అమ్మాయిలను ట్రాప్ చేయడం



మొదలుపెట్టారు. కాల్ సెంటర్ కు వచ్చే అమ్మాయిలను మాయమాటలు చెప్పి ట్రాప్ చేసేవాడు. గణేష్, జ్యోత్నలు కూడా బెంగళూరులో అమ్మాయిలను ట్రాప్ చేసేవారు. వీళ్లు ఒక స్టూడియో సెటప్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. తమ ట్రాప్ లో పడిన అమ్మాయిలతో న్యూడ్ వీడియోలు తీసేవారు. సైప్రస్ కు చెందిన ఎక్స్ యాంపస్టర్ అనే పోర్న్ వెబ్ సైట్ తో లింక్ పెట్టుకున్నారు. ఈ పోర్న్ సైట్ ఇండియాలో బ్యాన్ చేశారు. అయితే వీరు మాత్రం యూఆర్ఎల్ లింక్ ద్వారా పోర్న్ వెబ్ సైట్ లోకి అమ్మాయిల న్యూడ్ వీడియోలను పంపించేవారు. ఈ వెబ్ సైట్ లో లైవ్ వీడియోలను కూడా పెట్టేవారు. ఇలా అమ్మాయిల న్యూడ్ వీడియోలు, లైవ్ లో న్యూడ్ వీడియోలు పెట్టడం ద్వారా భారీగా సంపాదించేవారు. అయితే సైబర్ సెక్యూరిటీ- పోలీసులకు వచ్చిన సమాచారంతో అలర్ట్ అయ్యారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. డబ్బులకోసం అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని, వారి న్యూడ్ వీడియోలను లైవ్ లో పెట్టేందుకు ఏకంగా స్టూడియో ఏర్పాటు చేశారని దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఎక్స్ యాంపస్టర్ పోర్న్ వెబ్ సైట్ లో అనేక వీడియోలు, అమ్మాయిలతో లైవ్ లు కూడా ఇచ్చినట్లు- పోలీసులు చెబుతున్నారు. అమ్మాయిల అశ్లీల వీడియోలు పెట్టడం ద్వారా నిందితులు గణేష్, జ్యోత్న, లూయిస్ లు లక్షల్లో సంపాదించారని పోలీసుల విచారణలో తేలింది. గణేష్, జ్యోత్నలు 16 లక్షలు, లూయిస్ 11 లక్షలు పోర్న్ వీడియోలు సంపాదించినట్లు సైబర్ సెక్యూరిటీ- పోలీసులు గుర్తించారు. ఈ డర్టీ గ్యాంగ్ ఎంతమంది అమ్మాయిలను ట్రాప్ చేసి న్యూడ్ వీడియోలను పోర్న్ వెబ్ సైట్లలో అప్ లోడ్ చేశారో గుర్తించే పనిలో పడ్డారు. సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే

## తిరుమల తులాభారం కానుకల గోల్‌మాల్

### గత వైకాపా హయాంలో కాజేశారు
### టిటిడి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపణ

తిరుమల,ఏప్రిల్16(సాక్ష్యం): గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండిపోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలెన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైఫల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన



తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది. అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు- శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు- తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# మార్క్ శంకర్‌పై అసభ్యకర పోస్టులు

గుంటూరు,ఏప్రిల్16(సాక్ష్యం): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టి.. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మార్క్ శంకర్ లక్ష్యంగా పెట్టిన పోస్ట్‌లపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించామన్నారు. అందులోభాగంగా దర్యాప్తు చేపట్టామని... దీంతో ఈ పోస్టులు పెట్టిన వ్యక్తి..కర్నూలు జిల్లాకు చెందిన పొట్టపాశం రఘు అలియాస్ పుష్పరాజ్‌గా గుర్తించామని చెప్పారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసినట్లు- తెలిపారు. అల్లు అర్జున్, పవన్ కల్యాణ్ మధ్య జరిగిన సోషల్ మీడియా వార్‌లో భాగంగా అతడు ఈ పోస్ట్ చేశారని పేర్కొన్నారు. అల్లు అర్జున్‌కు మద్దతుగా మెగా కుటు-ంబంపై రఘు అలియాస్ పుష్పరాజ్ ద్వేషం పెంచుకున్నాడని తెలిపారు. గతంలో మహిళలపై సైతం ఇతడు అసభ్యకరమైన పోస్టింగ్స్ పెట్టాడని గుర్తు చేశారు. సింగపూర్‌లోని ఓ పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలయ్యాయి.

ఈ ప్రమాదంపై సమాచారం తెలియగానే.. పవన్ కల్యాణ్‌తోపాటు- ఆయన సోదరుడు చిరంజీవి దంపతులు సింగపూర్ వెళ్లారు. అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మార్క్ శంకర్ ఆరోగ్యం ప్రస్తుతం కుదుట పడినట్లు- తెలుస్తోంది. మరోవైపు కుమారుడు ప్రాణాలతో సురక్షితంగా బయటపడడంతో.. మార్క్ శంకర్ తల్లి అన్నా.. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తలనీలాలు సమర్పించుకొన్నారు. అలాగే వెంగమాంబ సన్నిధిలో ఒక పూట భోజనానికి విరాళం సైతం అందజేశారు. అలాంటి వేళ.. మార్క్ శంకర్ గాయపడ డంతో.. అతడినే లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ క్రమంలో నిందితుడిని అరెస్ట్ చేశారు

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయండి

**పోస్టర్ ని ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు**
**ఉద్యమకారుల మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న**

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 16 దంతాలపల్లి ప్రతినిధి
ఈనెల 21న హైదరాబాద్ లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల దంతాలపల్లి మండల




అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రు.25000 పెన్షన్, కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లీనర్ కి ఉద్యమకారులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు మార్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్,సుతారపు అర్జున్, నెల్లూరు యాకయ్య,గంధసిరి లక్ష్మయ్య,వెంకట్ రెడ్డి,సామాజిక విద్యావేత్త సేను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

**జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని**
**అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 16(సాక్ష్యం న్యూస్):
రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా



పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేసినయెడల సంబంధిత అకౌంట్ హొల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగును. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అఘోరి పెళ్లి చేసుకోవడం ఏమిటి? అసలు అతను ఏ జెండర్?

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 16(సాక్ష్యం న్యూస్):
శ్రీవర్షిని జీవితం నాశనం కావడానికి కొన్ని మీడియా సంస్థలు కూడా కారణమేనా? సభ్య సమాజం ఎటు పోతున్నది? ఆధ్యాత్మిక చింతనల పేరిట ఈ ప్రేమలు, దోమలు, పెళ్ళిళ్ళు ఏమిటి? వింతగా ఉందన్నారు. ఈ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఏం చేస్తున్నట్లు? అనేక సమస్యలు సృష్టిస్తున్న అఘోరి విషయంలో మౌనంగా ఉండడానికి కారణం ఏమిటి? అన్నారు తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడ పోలీసులపై, మీడియా ప్రతినిధులపై కూడా దురుసుగా ప్రవర్తించినప్పుడు ఈ అంశం శాంతి భద్రతల విఘాతం పరిధిలోకి రాదా? అంటూ ప్రశ్నించారు. తక్షణమే అఘోరి, శ్రీవర్షిని లను అరెస్టు చేసి బొక్కలో పడేయండి, అఘోరి యొక్క నేరాలు, ఘోరాలను ఆపండి. అన్ని కోరారు ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సెంట్రల్ కమిటీ. విజ్ఞప్తి చేశారు అఘోరికి సంబంధించిన ప్రసారాలను ఆపాలని మీడియా సంస్థలకు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య. విజ్ఞప్తి చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదిక రిలే దీక్షలకు వ్యాపార వర్గాల మద్దతు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 16 తొర్రూరు ప్రతినిధి:
తొర్రూర్ ప్రాంతంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా విచ్చేసి ఈ ప్రాంత సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అన్నారు.
బుధవారం అమరవీరుల స్తూపం దగ్గర గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను తొర్రూరు వ్యాపార వర్గాలు సందర్శించి ఈ పోరాటానికి మద్దతు తెలియజేయడం జరిగింది అనంతరం తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మాట్లాడుతూ, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ కూడా ఈ ప్రాంతంలో ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాలు కానీ సౌకర్యాలు గాని లేకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు. గత ప్రభుత్వంలోనే మంజూరైన వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో కాకుండా దూరంగా నిర్మించే ఆలోచనలను విరమించుకోని, ప్రజలకు అందుబాటులో ఉండే తొర్రూరు పశువుల సంతలో ఆసుపత్రి నిర్మాణం చేపడితే ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. తొర్రూర్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఏటీవో కార్యాలయం ఫైర్ స్టేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. గత రెండు సంవత్సరాలుగా అనేక రూపాల్లో చేస్తున్నటువంటి ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదికకు వారు అభినందనలు తెలిపారు. ఈ పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికైనా తొర్రూరు వ్యాపార వర్గాల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, బిజ్జాల వెంకటరమణ,అమరేందర్, బిఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాపాక



చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి హీరదర్, సిహెచ్ శ్రీనివాస్, తోట శ్రీనివాస్, సత్యనారాయణ, జయప్రకాశ్, చక్రపాణి, వనమాల ప్రకాష్, మరియు బీఎస్పీ పార్టీ నాయకులు ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్, సురేష్ బాబు తదితరులు మద్దతు తెలియజేశారు.

# ఎర్రబెల్లి రాజకీయ సన్యాసం వట్టి బూటకం

### 100 పడకల ఆసుపత్రిపై దయాకర్ రావు వ్యాఖ్యలు సిగ్గుచేటు

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 16 తొర్రూరు ప్రతినిధి:
రాజకీయ సన్యాసం తీసుకుంటానని పదేపదే ప్రకటించడం.. మాట మార్చడం మాజీ




మంత్రి దయాకర్ రావుకు అలవాటుగా మారిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్ అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి హామ్యా నాయక్ మాట్లాడారు.100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్ పై దయాకర్ రావు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసి మినీ ట్యాంక్ బండ్,ఆస్పత్రిని నిర్మించకుండా నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎర్రబెల్లి పగటి కలలు కంటున్నాడని,ఆయన కలలు కల్లలు గానే మిగిలిపోతాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క కౌన్సిలర్ స్థానం కూడా గెలవదని,చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి ఆపలేదన్నారు.తొర్రూరు ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతో పాటు సర్పంచ్ ఎంపీటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఎర్రబెల్లిని పాలకుర్తి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని, దయాకర్ రావు ఓటమి నుంచి ఇంకా తేరుకోలేదని, అభద్రతాభావంతో అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నాడన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500 లకు సబ్సిడీ గ్యాస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, యువ వికాసం పథకం ద్వారా పేదలకు లబ్ధి అందే విధంగా కృషి చేస్తుందన్నారు.రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డి లను విమర్శించే నైతిక హక్కు ఎర్రబెల్లి దయాకర్ రావు లేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను మానుకోకపోతే పాలకుర్తి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్లు కాందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,దొంగరి శంకర్, రాజేష్ నాయక్, ముద్దం మహబూబ్ రెడ్డి,మిత్తింటి హరీష్, లాక్య నాయక్,సహదేవ్, చిదిరాల రవి, చిన్న కోటయ్య, ప్రవీణ్ నాయక్,హపావత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దముప్పారంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి అపూర్వ స్పందన

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 16 దంతాలపల్లి ప్రతినిధి
మండలంలోని పెద్దముప్పారం గ్రామములో ఉ







చిత కంటి ఆపరేషన్ శిబిరానికి అపూర్వ స్పందన వచ్చిందని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ తెలిపారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్, అతిదులుగా జడ్పీ హెచ్ ఇంచార్జీ హెడ్మాస్టర్ శంకరయ్యలు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా గద్దల జాన్ మాట్లాడుతు ఫిబ్రవరి మొదలుకొని ఇప్పటివరకు 11 ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహించి సుమారు 550 మందికి ఆపరేషన్ లు చేయించమని తెలిపారు.ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతతోపాటు నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని , వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 101మందిని పరీక్షించగా 50 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చేడుపాక వెంకన్న,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, శంకర కంటి ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్ శివ రంగా, ప్రైమరీ పాఠశాల హెడ్మాస్టర్ కిషన్ నాయక్ ,ప్రగతి సేవా సమితి తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్,అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి , ఐకెపి సి ఎ మూరగుండ్ల వెంకన్న, వాలంటీర్లు ఈదుల సతీష్,ఎడ్ల శ్రీను,శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది , పాఠశాల ఉపాధ్యాయ బృందం,వివిధ గ్రామాల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన సూర్య

ఏటూరు నాగారం ఏప్రిల్ 16(సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం, రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యుజవన నాయకుడు తోట ప్రశాంత్ వివాహమునకు కాంగ్రెస్ యువజన రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య హాజరై నూతన



వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,మండల అధ్యక్షులు చిటమట రఘు,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికారి ప్రతినిధి ముక్కెర లాలయ్య,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, నాయకులు గంపల శివ.తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ఏటూరు నాగారం ఏప్రిల్ 16(సాక్ష్యం న్యూస్):
ఉపాధి అవకాశాన్ని శిక్షణ అనంతరం మహిళలు సద్వినియోగం చేసుకోవాలిని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు బుధవారం జ్యూట్ బ్యాగుల శిక్షణ కేంద్రం ను సందర్శించారు. ఏటురూనాగారం మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూలర్ సెల్ ఎంపైర్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్




సహకారంతో సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడం ఎంతో సంతోషకరమని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండి ఖాజా పాషా, కాకులమర్రి ప్రతీప్ రావు, సాయిబాబా గుడి చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ , తాడూరి రఘు, ట్రైనింగ్ మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న దేవేందర్

### ఆత్మహత్యకు వాళ్లిద్దరే కారణమని వాయిస్ రికార్డ్

తాడ్వాయి ఏప్రిల్ 16(సాక్ష్యం న్యూస్):



ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్లో ఉరేసుకుని దేవేందర్ ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకు రామిల్ల నరసయ్య, ప్రశాంత్ కారణం అంటూ దేవేందర్ సెల్ ఫోన్లో వాయిస్ రికార్డ్ పెట్టి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. దేవేందర్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.దదీంతో గ్రామంలో విషాద ఛాయల్ అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు పూర్ణ విలపించడం చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు

# భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి

**భూ భారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 16(సాక్ష్యం న్యూస్)
భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్ లతో కలసి భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.17వ తేదీ నుంచి ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని అన్నారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో జరుగుతుందని, విధుల నుండి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల వేదికల వద్ద సరైన ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరైన నాగ జ్యోతి

ఏటూరు నాగారం ఏప్రిల్ 16(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై నియోజకవర్గ ఏటూర్ నాగారం మండల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని,పంటలు బాగా పండాలని మాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఆ అయ్యప్ప స్వామిని, ప్రార్థించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, మాజీ ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, పిఎసిఎస్ చైర్మన్ కునూరు అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ దొడ్ల కృష్ణ, మాజీ ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి చంద్ర బాబు, మాదరి రామయ్య, వావిలాల రాంబాబు, కొండాయి చిన్ని, పాలకుర్తి విజయ్, మాదరి చంద్రమౌళి, మందపల్లి కృష్ణ, కావేరి చిన్ని, కోస్కుల రాంబాబు, వావిలాల ముత్తయ్య, కాళ్ల రామకృష్ణ, పెంచికల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ కు భూమాత పోర్టల్ కు చాలా తేడా

**నూతన చట్టంలో మరో 14 అంశాలను చేర్చిన ప్రభుత్వం**
**పూర్తి వివరాలను సేకరించిన అనంతరమే రిజిస్ట్రేషన్లు**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 16 (సాక్ష్యం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూమాత పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని



జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందని, భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి, 5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆరోజు నుండి సంవత్సరకాలం లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందని, గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని అన్నారు. ప్రస్తుతం మండల తహసీల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మే ఒకటి నుండి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2వ తేదీన పట్టాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా లోని మిగతా మండల కేంద్రాల్లో అవగహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, ఖజానా కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూమాత పోర్టల్ కొనసాగుతుందని అన్నారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఏటూరు నాగారం ఏప్రిల్ 16(సాక్ష్యం న్యూస్)

సీసీ రోడ్డు లను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ప్రారంభించారు



మండలం లోని పప్కాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు, సైడ్స్ డ్రైన్ పనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ.. అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

### -తీరనున్న నీటి సమస్య -ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్
ఏప్రిల్ 16( సాక్ష్యం న్యూస్ )

ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎంపీడీవో, మున్సిపల్ మరియు హౌజింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 18 వరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలు నమోదు చేసి 21న తుది జాబితా తయారు చేయాలన్నారు. ఇంటి స్థలం ఉండి జాబితాలో పేరున్న వారికి మొదటి అవకాశం కల్పించబడునని, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలలకు మరియు పూరిగుడిసెలో నివాసం ఉంటున్నవారికి మొదటి విడతలో అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంచార్జ్ మంత్రి సహకారంతో అదనంగా 20 శాతం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి ఆర్థిక సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు 400 ఎస్.ఎఫ్.టి స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని దానిని 600 ఎస్.ఎఫ్.టి పెంచడం



జరిగిందన్నారు. ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేసిన గ్రామాలలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు మొదటి విడతగా రూ.లక్ష డబ్బులు నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అధికారులు, ఇందిరమ్మ కమిటీ తయారుచేసిన జాబితాలో పేర్లు ఉన్నవారికి మాత్రమే నిర్మాణాన్ని బట్టి బిల్లులు ఇవ్వడం జరుగుతుందని అలా కాకుండా ఇంతకుముందు ఇంటి నిర్మాణం చేసుకొని అటువంటి ఇంటికి బిల్లులు ఇవ్వమంటే కుదరదన్నారు. అటువంటి ఇళ్ల గురించి తర్వాత ఆలోచిస్తామన్నారు. మంజూరు అయిన వాటిని కూడా ఇందిరమ్మ కమిటీ ద్వారా ఎంపిడిఓలు, జిల్లా అధికారి, ప్రత్యేక అధికారులు మరొక్కసారి విచారణ చేసిన తర్వాతే లబ్దిదారులకు అందజేయబడుతాయన్నారు. అవినీతికి తావు లేకుండా అర్హులకే అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నీటి ఎద్దడి నివారణకు 25 రోజుల్లో సమీక్షించి రూ. 70 లక్షల ద్వారా డెడికేటెడ్ లైన్ గొర్రెక్కల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు నాణ్యత లేని పైప్ లైన్ వేయడం ద్వారా నీటి సమస్య తీవ్రమైందన్నారు. గూడూర్, బోరంచ, పోచారం వద్ద 75 హెచ్.పి మోటర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. వీటి కోసం ప్రత్యేకంగా మోటర్లు నిర్మించాలని దీనికి మూడు నెలలు గడువు పడుతుందని చెప్పడంతో ప్రత్యేకంగా మోటర్ నిర్మాణ కంపెనీల యజమాన్యంతో మాట్లాడి 15 రోజుల్లో మోటార్ నిర్మాణం చేసి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మోటార్ల ఏర్పాటుతో నారాయణఖేడ్ నియోజకవర్గంలో నీటి ఎద్దటి నివారణ పూర్తిస్థాయిలో జరుగుతుందన్నారు. 10 సంవత్సరాలుగా నీటి ఎద్దడి ఉన్న గునుకులకుంట గ్రామంలో 10 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ మంజూరు చేసి నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. షాపూర్, బోరంచ ఎత్తిపోతల పథకం వద్ద రూ. 3 కోట్లతో మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా 30 గ్రామాలకు కంగ్టి మండలానికి నీటి సరఫరా జరుగుతుందన్నారు. స్పెషల్ ఫండ్ జిల్లా కలెక్టర్ రూ. కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నీటి ట్యాంకర్ల ద్వారా మున్సిపాలిటీలో నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నీటి ఎద్దటి నివారణకు నిధులు మంజూరు చేసిన ఇంచార్జ్ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, నాయకులు వినోద్ పాటిల్, పండరి రెడ్డి, దిగంబర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్,ఆయా మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా

### తరలిస్తున్న 5 బోల్లోరా వాహనాలు సీజ్
### 10మంది పై కేసు నమోదు

తాడ్వాయి ఏప్రిల్ 16 న్యూస్ :

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో



అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా పశువులు 5 బొల్లోరా గూడ్స్ వాహనలలో తరలిస్తున్న 10 మంది ని మంగళవారం అర్ధం రాత్రి తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి గో అక్రమ రవాణా దారులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.

ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుండి కొంతమంది ఎలాంటి నిబంధనలు పాటించకుండా. అనుమతులు లేకుండా. మూగ జీవాలను ( పశువులు) బుల్లోరా వాహనంలో తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం వచ్చిందన్నారు ఈ మేరకు అర్ధరాత్రి మంగళవారం తాడ్వాయి జాతీయ రహదారిపై తనిఖీలు చేపట్టామన్నారు. ఇతనికిలో చర్ల ప్రాంతం నుండి ఐదు బోల్లోరా వాహనాలలో 69 పశువులను తరలిస్తున్న 10 పదిమందిని పట్టుకొని బోల్లోరా వాహనాలను సీజ్ చేశామని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు కాగా పట్టుబడిన 10 మందిపై కేసు నమోదు చేసి పశువులను సురక్షితంగా గోశాలలకు తరలించామన్నారు. టీ ఎస్ 49.9402.బోలోరో దారం సొత్తు శ్రీను. కొమ్మాల గ్రామం. గూగుల్ గొట్టియా మంగళగిరి ఖానాపూర్. టీఎస్ 22 టి ఎ 3179. బోలోరో. సాయిల్ క్రాంతి. కొమ్మాల గ్రామం. కోళ్ల కంటి రమేష్ కొమ్మాల గ్రామం. టీజీ 24టీ 0482బొలోరో గూగుల్ వచ్చేందర్ అయినపల్లి కానాపురం. భూకే అరుణ్ .అయిన పెల్లి కానాపురం. ముద్ర బోయిన అశోక్ కొమ్మల. గ్రామం. బానోత్ రజిత అయిన పల్లి ఖానాపూర్ గ్రామం. అల్లి విజేందర్ గురజాల నర్సంపేట. గ్రామం. ఆముగోత్ విజేందర్ అయిన పెల్లి కానాపూర్ గ్రామం. కి చెందిన వ్యక్తులు






10మంది పశువుల అక్రమ రవాణా చేస్తూ మూగజీవాలను కబేలాలకు తరలిస్తున్నారూ కేసు లు నమోదు చేయడం జరిగింది. పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్. సి ఆర్ పిఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తిరుమలలో విఐపిలకే ప్రాధాన్యం

### సామాన్యులకు దక్కని దర్శనభాగ్యం

తిరుమల,ఏప్రిల్16 : తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. కంపార్ట్మెంట్లో నిండి బయటకు క్యూలు కడుతున్నారు. ఏటా ఇదే తంతు సాగుతోంది. విఐపిలు పదేపదే రావడంతో వారికోసం దర్శనాలను నిలిపివేస్తున్నారు. వారి రాకను నియంత్రిస్తామన్న హామీ నెరవేరడం లేదు. తిరుమల శ్రీవారిని సామాన్యులు మాత్రమే దర్శించుకునేలా ఆంక్షలు విధించాలని భక్తులుకోరుతున్నారు. రద్దీ ఉన్న సమయాల్లోనూ విఐపిలు రావడం వల్ల తీవ్రిబ్బందులు కలుగుతున్నాయని, సామాన్యులకు దర్శనం కలగడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. భక్తులు తమ ఆపదల మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని అలాంటి సమయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. అయినా దేవుడికి భక్తుడికి మధ్య



అధికారుల పెత్తనం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ముందు భక్తులకు సత్వర దర్శనం కలిగేలా విఐపిలను నియంత్రించాలని అన్నారు. ఆ నిబంధనేదో ముందు ప్రజాప్రతినిధులకు విధించాలని అంటున్నారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం. కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు. ప్రశాంతతకు మారుపేరు తిరుమల.. అయితే పెత్తనం చెలాయించాలనుకోవడం సరికాదు. ఇకపోతే ఇటీవల ఇక్కడ అన్యమత ప్రచారాలు, మద్యం, మాంసం తదితర విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మూగ రోదన..

### కబేలాలకు తరలుతున్న మూగజీవాలు
### అగని పశువుల అక్రమ రవాణా



తాడ్వాయి ఏప్రిల్ 16 న్యూస్ :

గ్రామీణ ప్రాంతాలలో నుండి నిత్యం ప్రతి రోజూ పదుల సంఖ్యలో మూగ జీవాలు (పశువులు) గో అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. నోరు లేని మూగ జీవాలు కంట తడి పెట్టి రోదిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల కేంద్రంగా గో మాఫియా డాన్ లు . చతిస్గఢ్ రాష్ట్రం పరిసర ప్రాంతాలలో తక్కువ ధరకు పశు వులు కొనుగోలు చేసి బోల్లోరా వాహనాలు .కంటైనర్లలో ఎలాంటి అనుమతులు.నిబంధనలు పాటించకుండా పశువులకు మేత తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా. ఒకదానిపై ఒకటి కాళ్లు చేతులు విరిచి మూగ జీవాలను హింసిస్తూ కబేలాలకు తరలిస్తూ సంపాదన ద్యేయంగా గో మాఫియా వ్యవహరిస్తూ నిత్యం అడ్డ అదుపు లేకుండా గో అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ములుగు. ఏటూరు నాగారం సబ్ డివిజన్ పరిధిలో ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆయా సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ పశువుల అక్రమ రవాణా నియంత్రించడం కోసం ఎన లేని కృషి చేస్తున్న అక్రమంగా పశు వులను తరలిస్తున్న పట్టుబడి కేసులు అవుతున్న నేరస్తుల తీరు మారడం లేదు. గో అక్రమ రవాణాను పట్టుబడిన మరుసటి రోజు నుండే మరల పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ములుగు డివిజన్ పరిధిలో పశువుల అక్రమ రవాణా చేస్తూ 30 కి పైగా కేసులు నమోదు చేసి 300 పైగా పశువులను సంరక్షించి గోశాలకు తరలించారు. ఇట్టి కేసులో 90 మందికి పైగా నేరస్థులను పోలీస్ శాఖ వారు అరెస్ట్ చేశారు. 2025లో జనవరి నుండి అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం పట్టుబడి నేరస్తుడు పై కేసు నమోదు చేసి. ఎనిమిది పశువులను సంరక్షించి గోశాలకు తరలించారు. ఏటూరు నాగారం సబ్ డివిజన్ పరిధిలో



పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న 10 కేసులు నమోదు పశువులను సంరక్షించి గోశాలకు తరలించారు. ఇట్టి పది కేసులలో 42 మంది నేరస్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.2025లో జనవరి నుండి అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై పది కేసులు నమోదు చేసి. పది కేసులలో 26 మంది నేరస్తుల ను అరెస్టు చేశారు. ఇట్టి కేసులలో 169 పశువులను



సంరక్షించి గోశా లకు తరలించారు. పశు వుల అక్రమ రవాణా నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎనలేని కృషి చేస్తున్న పశు వుల అక్రమ రవాణా ఆగడం లేదు. పశు అక్రమ రవాణా అడ్డు అదుపు లేకుండా ఏదేచ్ఛగా రవాణా జరుగుతుంది. గోమాఫియా ముఠా పశువులను ఛత్తీస్గఢ్ పరిసర ప్రాంతాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి. చర్ల కేంద్రంగా స్థావరాలు ఏర్పాటు చేసి. బోల్లోరా. వాహనాలు కంటైనర్లలో గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో పశువులను కాళ్లు చేతులు విరిసి . మూగజీవాలను హింసిస్తూ. ఒకదానిపై ఒకటి వేసి హైదరాబాద్ కేంద్రంగా కబేలాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వాజేడు. మంగపేట .తాడ్వాయి. వెంకటాపురం. ములుగు. ఏటూర్ నాగారం. కన్నాయిగూడెం .మండలాల నుండి కొంతమంది వ్యక్తులు గోమాఫియా ముఠాగా ఏర్పడి నిత్యం ప్రతిరోజు బొలోరో వాహనాలు కంటైనర్లలో అక్రమంగా పశువులను తరలించి సొమ్ము చేసుకోవడం జరుగుతుంది. ఏటూర్ నాగారం మండలంలోని రామన్నగూడెం కు చెందిన ఓ వ్యక్తి పశు వుల అక్రమ రవాణాలో ఆరితేరారు. ఏకంగా పశువుల అక్రమ రవాణాకు ఐదు బుల్లోరా వాహనాలు కొనుగోలు చేసి సరిహద్దు చెక్ పోస్టు దాటిస్తూ లాభార్జన గడుస్తున్నట్లు గ్రామంలో విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇట్టి వ్యక్తిపై గతంలో వాజేడు పోలీస్టేషన్లో అక్రమ పశువులను తరలిస్తున్న క్రమంలో కేసు నమోదు కార్ సీజ్ చేయడం జరిగిందని పలువురు వాపోతున్నారు. ఈజీ మనకి అలవాటు పడిన కొంతమంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి రాత్రి పూట అక్రమ పశువుల వాహనాలను సరిహద్దు చెక్ పోస్ట్ దాటిస్తూ అక్రమ వస్తువులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అక్రమంగా పశువులను తరలిస్తున్న గోమాఫియా పశువులను తరలిస్తున్న క్రమంలో ముందుగా తమ ఎస్కార్ట్ వాహనాలుగా కార్లను ఉపయోగించి అక్రమంగా పశువుల వాహనాలను కంటైనర్లను సరిహద్దు చెక్ పోస్ట్ దాటిస్తూ అక్రమ వస్తువులకు పాల్పడుతున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గో అక్రమ రవాణా పూర్తిస్థాయిలో నిర్మూలించి గోవులను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు జంతు ప్రేమికులు కోరుతున్నారు.

**పశువుల అక్రమ రవాణా పై కఠిన చర్యలు తప్పవు**
**ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్**

పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు.పశువుల అక్రమ నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎనలేని కృషి చేస్తుంది. పశువులు అక్రమంగా తరలిస్తున్న పాత నేరస్థులపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి నిరంతరం వారిపై నిఘ పెంచడం జరిగింది.

# నూకపంగు గోపాలకృష్ణకు నంది అవార్డు



**కోదాడ ఏప్రిల్ 16 (సాక్ష్యం)** భక్తి పాటల గాయకుడిగా రాణిస్తున్న కోదాడ వాసి నూకపంగు గోపాలకృష్ణను ఉజ్వల సంస్థ నిర్వాహకులు నంది అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా నూకపంగు గోపాలకృష్ణ బుధవారం మాట్లాడుతూ జ్యోతిష్య పండితుడు దైవజ్ఞ శర్మ, ఉజ్వల సంస్థ నిర్వాహకురాలు లక్ష్మి, ఇతర ప్రముఖులు రాజు గురుస్వామి, బాలరాజు ప్రముఖ సాంఖ్యక శాస్త్రం నిపుణులు దైవజ్ఞ శర్మ చేతుల మీదగాచేతుల మీదుగా తాను నంది అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. పేద కుటుంబంలో పుట్టిన గోపాలకృష్ణ కళ ను నమ్ముకుని స్వశక్తితో వందలాది భక్తి, సామాజిక, గీతాలు పాడుతూ గాయకుడిగా ఎదగడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్ముందు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, కోదాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# క్రమశిక్షణ రహితం వల్ల
# మనిషి చనిపోతాడు: ఈఈ సత్యనారాయణ





**కోదాడ ఏప్రిల్ 16 (సాక్ష్యం)** పని భారం చేత మనిషి చనిపోడు కానీ క్రమశిక్షణ రహితం వల్ల మనిషి మరణిస్తాడని కోదాడ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ అన్నారు.బుధవారం స్థానిక ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం పాలిటెక్నికల్ టిఎస్ఆర్జెసి ఉచిత కోచింగ్ సెంటర్ లో కోచింగ్ విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఆస్క్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. దుర్గయ్య, మాతంగి ప్రభాకర్ రావు,కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి,కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు,రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కే స్వామిదాస్,రిటైర్డ్ మున్సిపల్ శాఖ పి యాదగిరి,డాక్టర్ శ్రీ ప్రియ,ఫ్యాకల్టీ కన్నయ్య,హరి ప్రసాద్,కిరణ్ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గోశాలకు గ్రాసం అందజేత




**కోదాడ ఏప్రిల్ 16 (సాక్ష్యం)** వాసవి క్లబ్, కోదాడ వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు దాతల సహకారం తో కోదాడ గుంటిరఘునాథ స్వామి దేవాలయం నందు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వెనుక ఉన్న ఓరుగంటి రంగారావు గోశాలలో గోవులకు కావాల్సిన 100 కు పైగా గడ్డి మోపులను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతలు పత్తి నరేందర్ ,వెంపటి నరసింహారావు, శశి కుమారి, గోళ్ళ నాగేశ్వరరావు ,రేపాల వెంకట బ్రహ్మాజీ ల దాతృత్వం మరువలేనిది అని, మూగజీవాల కోసం కు గ్రాసం అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సి బెలిదే భరత్, ఆర్ ఇ సి కొండూరి మాధవి, డీపీఓ బండారు శ్రీనివాసరావు, డీపీసీ ఇమ్మడి సతీష్ బాబు, గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభను
# విజయవంతం చేయాలి: చిరుమర్తి లింగయ్య

– కాంగ్రెస్ పార్టీ పీడను అంతమొందించాలి





**చిట్యాల ఏప్రిల్ 16(సాక్ష్యం)** వరంగల్ లో ఈ 27 న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.చిట్యాల మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పీడనను అంతమొందించేందుకు పోరాటాల ఖిల్లా ఓరుగల్లు జిల్లా నుండే గులాబీ అధినేత సమర శంఖం పూరించనున్నారని అన్నారు.14 ఏండ్లు శ్రమించి ఢిల్లీ పెద్ద మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించారు.తెచ్చిన తెలంగాణ అభివృద్ధి కోసం కెసిఆర్ నే సీఎం కావాలని ప్రజలు గెలిపించారు. ప్రజలు ఇచ్చిన అవకాశం మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల ఆకాంక్ష ల మేరకు తీర్చి దిద్దారనీ అసంబద్ధ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా కాలం వెళ్లదీస్తుందని గ్రామ గ్రామాన బిఆర్ ఎస్ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంకై ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.గ్రామ గ్రామాల నుండి వరంగల్ రజతోత్సవ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,మాజీ ఏఎంసీ చైర్మన్ ఆది మల్లయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల ఐలయ్య,పేరేపల్లి మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్,మెండే సైదులు,సుంకరి యాదగిరి,మర్రి జలంధర్ రెడ్డి,పొలేపల్లి సత్యనారాయణ,అగు అశోక్, జిట్ట బొందయ్య,కోనేటి ఎల్లయ్య,కంభంపాటి నరసింహ, రత్నం నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ అభియాన్

**చిట్యాల ఏప్రిల్ 16 (సాక్ష్యం)** చిట్యాల మండలం గుండ్రాం పల్లి, సుంకెనపల్లి అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని, ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, మళ్లీ బిడ్డల క్షేమం, 1000రోజుల యొక్క ప్రాధాన్యత, ఆరు నెలలు నిండిన పిల్లలకు అందించే అదనపు ఆహారం, గర్భిణీ స్త్రీలు తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గర్భిణీలు, బాలింతలు,తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకెనపల్లి ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం ఎన్.శాంత కుమారి, ఉపాధ్యాయురాలు బి.ఆహల్య, రాధిక, హెచ్ ఎ ఎన్ ఎం లు హేమలత, మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్లు లక్ష్మమ్మ, శమంత, ఇందిర, కళమ్మ, భాగ్యమ్మ, రజిత, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.





## కిట్స్‌లో ముగిసిన బిల్డింగ్ ప్లానింగ్ సాఫ్ట్వేర్ పై శిక్షణ తరగతులు



**కోదాడ ఏప్రిల్ 16 (సాక్ష్యం)** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినులకు బిల్డింగ్ ప్లాన్ సాఫ్ట్వేర్ పై రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్ గా వచ్చినటువంటి హేమంత్ కృష్ణ ప్రోగ్రామింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ప్రోగ్రాం వలన విద్యార్థులకు బిల్డింగ్ ప్లానర్ గా ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు , విభాగాధిపతి డాక్టర్ జనార్ధన్ , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

### వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్
## ఎండి గౌస్ ఖాన్‌కు ఘన సన్మానం



**చౌటుప్పల్ ఏప్రిల్ 16 (సాక్ష్యం)** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎండి గౌస్ ఖాన్ ను బుధవారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ రాజేందర్ ముదిరాజ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు లింగస్వామి గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుముందు ఎండి గౌస్ ఖాన్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

### చిట్యాల మున్సిపాలిటీ
## కమిషనర్‌గా దండు శ్రీను



**చిట్యాల ఏప్రిల్ 16(సాక్ష్యం)బీ** చిట్యాల మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా మంగళవారం నాది బాధ్యత స్వీకరించిన దండు శ్రీను నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ నుండి చిట్యాలకి బదిలీ పై వచ్చారు.ప్రస్తుత కమిషనర్ వీరేందర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ కి బదిలీపై వెళ్ళారు.

### మృతుని కుటుంబానికి చెక్కు పంపిణీ చేసిన
## మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లామరిపెడ పురపాలక సంఘం లో ఔట్సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అక్కినపల్లి లక్ష్మయ్య 17.03.2025 తారీఖున మరణించినారు వారి కుటుంబానికి ఫ్యూనరల్ చార్జెస్ అందించిన మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి. ఈ కార్యక్రంలో హెల్త్ అసిస్టెంట్ జి .వీరన్న, వార్డ్ ఆఫీసర్. ఏకలవ్య, ఆపరేటర్ అశోక్ పాల్గొన్నారు..

### చెంది గ్రామంలో
## పేకాట వ్యక్తులు ముగ్గురు అరెస్ట్.!

ఎస్సై మధుకర్ రెడ్డి !

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని చెంది గ్రామంలో చండికామాత దేవాలయ పరిసర ప్రాంతంలో మూడు ముక్కలాట ఆడుతున్నారని స్థానికుల సమాచారం మేరకు ఎస్సై మధుకర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బందితో వెళ్లారు. అక్కడ ముగ్గురు వ్యక్తులు, శివన్న గారి శివుడు, వల్తూరి శ్రీశైలం, సంధి గారి నర్సింలు విరిపై కేసు నమోదు చేసారు. ఈ ముగ్గురు కూడా చంది గ్రామానికి చెందిన వారే మూడు ముక్కలాట (పేకాట) ఆడుతున్నారు. వారి వద్ద నుండి 1620. రూపాయలు మరియు ఒక సెల్ ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :** దూల్మిట్ట మండలం లింగాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఇటీవల బిఆర్ఎస్ కార్యకర్త తాటికొండ శేఖర్ రెడ్డి గారి అమ్మమ్మ గారు మెదిని వెంకటవ్వ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చౌక ధరల దుకాణాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారన్న ప్రచారం

– అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేష్ రెడ్డి



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 16 ఏప్రిల్** అసత్య ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో చౌక దుకాణాలు ద్వారా ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారంపై ఆయన బుధవారం ఒక ప్రకటన. విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి, సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని ఆయన సూచించారు. జిల్లాలో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని అవి పోషకాలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్రజలు ఆందోళన చెందొద్దని సూచించారు.

## ఎస్ఎంకె బ్రాండ్ స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** చేర్యాల పట్టణంలో దుల్మిట్ట గ్రామానికి చెందిన మని సాయి, అంజు శర్మలు ఎస్ఎంకె బ్రాండ్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆ భగవంతుని దయవల్ల మీ వ్యాపారం మంచిఅభివృద్ధి స్థాయిలో సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలి

– విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు: ఎస్పి








**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 16 ,(సాక్ష్యం న్యూస్ ),** క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని , బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నారు . బుధవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో నిర్వహించిన నేరసమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మార్చి నెలలో విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.క్రికెట్ బెట్టింగులు, ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్షపడేలా పనిచేయాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేయాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు,సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని దొంగతనాల నివారణకై ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలియజేశారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులపై నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ , సీఐలు, ఎస్సైలు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది , తదితరులు ,పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో పొరుగు కూలీలుపటా తరలివస్తున్న వేలాదిమంది

**నిజామాబాద్,ఏప్రిల్ 16 ,(సాక్ష్యం న్యూస్ ),**జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉం. ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మం కూలీల అవసరం ఉంటుందని అంచనా. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలు కు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉం. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధ ప్రాతిపకన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినందున మొదట కొన్ని రోజులు చిన్న చిన్న సమస్యలు ఏర్పడిన వాటిని పరిష్కరించుకుంటూ ధాన్యం సేకరణ పూర్తిచేస్తామని వారు తెలిపారు. సమయం తక్కువ ఇచ్చిన గన్నిబ్యాగులు, ఇతర ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

# అందాన్ని పెంచే 'వెదురు'!



సాధారణంగా వెదురును నిర్మాణ వస్తువుగానే పరిగణిస్తుంటాం.. కానీ ఇది చక్కటి సౌందర్య సాధనంగానూ పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు వివిధ రకాల సౌందర్య సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయంటున్నారు.సాధారణంగా వెదురును నిర్మాణ వస్తువుగానే పరిగణిస్తుంటాం.. కానీ ఇది చక్కటి సౌందర్య సాధనంగానూ పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు వివిధ రకాల సౌందర్య సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయంటున్నారు. వెదురుతో ఇన్ని ప్రయోజనాలున్నాయి కాబట్టే కొరియన్లు తమ సౌందర్య పరిరక్షణలో భాగంగా దీన్ని ఎక్కువగా వాడుతుంటారట! మరి, అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవడంలో వెదురు ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం రండి..

**అందానికి.. జుట్టు ఆరోగ్యానికి..!**

వెదురులో సిలికా, కొలాజెన్ స్థాయులు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మానికి తేమనందించి మృదువుగా మార్చుతాయి. వృద్ధాప్య ఛాయల్ని దూరం చేసి నవయవ్వనంగా కనిపించేలా చేస్తాయి. అలాగే సిలికా చర్మానికి రక్తప్రసరణను మెరుగుపరిచి చర్మం ప్రకాశవంతంగా మెరిసేలా చేస్తుంది. మొటిమల కారణంగా చర్మం బయటి పొర దెబ్బతింటుంది. తద్వారా వాతావరణంలోని బ్యాక్టీరియా, ఇతర కాలుష్య కారకాలు చర్మంపై దాడి చేస్తాయి. ఇలా జరగకూడదంటే వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌తో తయారుచేసిన సౌందర్య సాధనాల్ని ఉపయోగించమంటున్నారు నిపుణులు. తద్వారా మొటిమల సమస్యకు కూడా చెక్ పెట్టచ్చంటున్నారు.డీటాక్సిఫై ఏజెంట్‌గా వెదురుకు పేరుంది. కాబట్టి దీంతో తయారుచేసిన సౌందర్య ఉత్పత్తులు/సాధనాల్ని తరచూ ఉపయోగించడం వల్ల చర్మంలోని మలినాలు, విష పదార్థాలు తొలగిపోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. వెదురు ఎక్స్‌ట్రాక్ట్స్‌లో ఉండే అమైనో ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్లు.. సూర్యరశ్మిలో ఉన్న అతినీలలోహిత కిరణాల ప్రభావం చర్మంపై పడకుండా రక్షణ కల్పిస్తాయి. ఫ్రీరాడికల్స్ చర్మ కణాల్ని దెబ్బతీస్తాయి. తద్వారా ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడే ప్రమాదముంది. అదే వెదురుతో తయారుచేసిన ఉత్పత్తుల్ని తరచూ వాడితే ఫలితం ఉంటుంది. వీటి వల్ల చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలుంటాయి. ఇవి అలర్జీలు, రాషెస్ వంటి చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సహకరిస్తాయి. అందుకే వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌తో తయారుచేసిన క్లెన్సర్లు, బాడీవాష్‌లను చర్మానికి ఉపయోగించడం మేలంటున్నారు నిపుణులు. వెదురులోని సిలికా చర్మ సౌందర్యానికే కాదు.. జుట్టు ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఇది జుట్టు కుదుళ్లకు పోషణను అందించడంతో పాటు రక్తప్రసరణ, ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. ఫలితంగా జుట్టు ఒత్తుగా, ప్రకాశవంతంగా పెరిగేందుకు దోహదం చేస్తుంది. గోళ్లు పొడవుగా పెంచుకోవడానికి ఇష్టపడుతుంటారు కొందరు. అయితే సరైన పోషణ అందక అవి పదే పదే విరిగిపోతుంటాయి. అలా జరగకూడదంటే వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌తో తయారుచేసిన గోళ్ల సంరక్షణ ఉత్పత్తుల్ని వాడడం మంచిదంటున్నారు నిపుణులు. ఇందులోని సిలికా గోళ్లకు కావాల్సిన పోషణను అందించడంతో పాటు రక్తప్రసరణనూ మెరుగుపరుస్తుంది.

**ఎలా వాడాలి?**

చర్మ సంరక్షణ, కేశ సౌందర్యం, గోళ్ల పరిరక్షణలో కీలక పాత్ర పోషించే వెదురు ప్రస్తుతం మా ర్కెట్లో.. సీరమ్, షీట్ మాస్కులు, ఫేస్ మిస్ట్, మాయిశ్చరైజర్లు, క్లెన్సర్ల రూపంలో అందుబాటులో ఉం ది. అలాగే వెదురు ఎక్స్‌ట్రాక్ట్ పరిమాణం ఎక్కువగా ఉన్న కొరియన్ బ్యూటీ ఉత్ప త్తుల్ని నిపుణుల సలహా మేరకు వాడచ్చు. ఇక జుట్టు విషయానికొస్తే.. వెదురు ఎక్స్‌ట్రాక్ట్‌తో తయారుచేసిన షాంపూలు, కండిషనర్లు సైతం లభిస్తున్నాయి. అలాగే గోళ్ల ఆరోగ్యాన్ని పెంచే క్రీమ్స్, వెదురుతో తయారుచేసిన మానిక్యూర్ స్టిక్స్ కూడా మార్కెట్లో దొరు కుతున్నాయి. అయితే ఎంచుకునే ముందు నిపుణుల సలహా తీసుకోవడం, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మాత్రం మర్చిపోవద్దు.

## మీ పిల్లలు పళ్లు తోమట్లేదా?

చిన్నారులు పళ్లు తోమడానికి మారాం చేస్తారు. తిన్న తర్వాతా శుభ్రం చేసుకోరు. దీంతో అవి ఇట్టే గారపట్టిపోతాయి. రంగూ మారతాయి. ఇలాంటప్పుడు పేస్టుతో కాకుండా ఈ సహజ పదార్థాలతో క్లీన్‌చేసే ప్రయత్నం చేయండి.

చిన్నారులు పళ్లు తోమడానికి మారాం చేస్తారు. తిన్న తర్వాతా శుభ్రం చేసుకోరు. దీంతో అవి ఇట్టే గారపట్టిపోతాయి. రంగూ మారతాయి. ఇలాంటప్పుడు పేస్టుతో కాకుండా ఈ సహజ పదార్థాలతో క్లీన్‌చేసే ప్రయత్నం చేయండి. వాళ్లూ ఉత్సాహంగా చేసేస్తారు.


స్ట్రాబెర్రీలు: ఈ పండ్లలో మాలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది పళ్లను సహజంగా శుభ్రం చేసి, మెరిసేలా చేస్తుంది. వీటిని కనీసం వారంలో రెండు సార్లయినా తినేలా చూడండి. బోలెడంత సి విటమిన్‌తోపాటు ఇతర పోషకాలూ అందుతాయి.

యాపిల్: రోజుకో యాపిల్ తింటే... డాక్టర్ అవసరం ఉండదు అన్న సామెత వినే ఉంటాం. శరీరానికి పోషకాలు అందడమే కాదు... ఈ పండు ముక్కలు నమిలి తినడంవల్ల దంతాలు కూడా శుభ్రపడతాయి. వీటిలో ఉండే సహజ ఆమ్లాలు దంతాలపై పేరుకుపోయిన గారను తొలగిస్తాయి.

వంట సోడా: అన్నం తిన్న తర్వాత వేలిపై కాస్త బేకింగ్ సోడా వేసి రుద్దుకోమనండి. రంగు మారిన పళ్లు తెల్లగా మిలమిలలాడతాయి.

ఉప్పు నీళ్లు: ఆహారం తీసుకున్నాక సరిగ్గా నోరు పుక్కిలించకపోతే... ఆహార వ్యర్థాలు పళ్లల్లో ఇరుక్కుపోతాయి. దాంతో క్రిములు చేరతాయి. ఇలాకాకుండా ఉండాలన్నా, చిగుళ్లు బలంగా మారాలన్నా... కాసిని ఉప్పు నీళ్లు నోట్లో పోసి పుక్కిలించి ఊసేయమనండి చాలు.





## వీటిని తినే ముందు నానబెట్టాలి

ఒక్కో పదార్థాన్ని వండుకొని తినే పద్ధతి ఒక్కోలా ఉంటుంది. ఈ క్రమంలో డ్రైఫ్రూట్స్, గింజలు.. వంటి కొన్ని పదార్థాల్ని నేరుగా తినేస్తుంటాం. అయితే వీటిని పచ్చిగా కంటే నానబెడితే ఈ పదార్థాల్లోని పోషకాలు రెట్టింపయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు.ఒక్కో పదార్థాన్ని వండుకొని తినే పద్ధతి ఒక్కోలా ఉంటుంది. ఈ క్రమంలో డ్రైఫ్రూట్స్, గింజలు.. వంటి కొన్ని పదార్థాల్ని నేరుగా తినేస్తుంటాం. అయితే వీటిని పచ్చిగా కంటే నానబెడితే ఈ పదార్థాల్లోని పోషకాలు రెట్టింపయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. వీటిని తీసుకోవడం వల్ల ఈ పోషకాలు శరీరానికి అంది.. సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని చెబుతున్నారు. మరి, ఏయే పదార్థాల్ని తినే ముందు నానబెట్టడం మంచిదో తెలుసుకుందామా? చాలామంది కిస్‌మిస్‌లు నేరుగా తినేస్తుంటారు. కానీ వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టుకొని తీసుకోవడం మరీ మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటిలో ఉండే ఐరన్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్ల స్థాయులు నానబెట్టడం వల్ల రెట్టింపవుతాయట! వీటిని తీసుకోవడం వల్ల ఈ పోషకాలు శరీరానికి అందడంతో పాటు.. జీర్ణశక్తీ పెరుగుతుందని చెబుతున్నారు. అలాగే ఈ నానబెట్టిన కిస్‌మిస్‌లను నేరుగా తినచ్చు.. లేదంటే సెరల్స్, సలాడ్స్‌లోనూ భాగం చేసుకోవచ్చు.సబ్జా గింజల్ని నానబెట్టుకొనే తీసుకుంటుంటారు చాలామంది. దీనివల్ల వీటిలో అధికంగా ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, ప్రొటీన్.. వంటి పోషకాల స్థాయులు పెరుగుతాయట! ఇవి అరుగుదలను ప్రేరేపించడంతో పాటు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. అలాగే కడుపు నిండుగా ఉండేలా చేసి బరువు తగ్గడంలోనూ సహకరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవిసె గింజల్ని రాత్రంతా నీటిలో నానబెట్టడం వల్ల మ్యుసిలేజ్ అనే జెల్ తరహా పదార్థం విడుదలవుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. అలాగే ఇందులో ఉండే లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్.. వంటి పోషకాల స్థాయులు పెరుగుతాయి. వీటిని తీసుకోవడం వల్ల పొట్ట ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. బాదం పప్పుల్ని నేరుగా కంటే నానబెట్టుకొని తినడం వల్ల అధిక ఆరోగ్య ప్రయోజనాల్ని పొందచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీటిని నానబెట్టడం వల్ల ఫైటికామ్లం అనే ఎంజైమ్ విడుదలవుతుంది. ఇది శరీరానికి పోషకాల్ని గ్రహించే శక్తినిస్తుంది. కాబట్టి రోజూ గుప్పెడు నానబెట్టిన బాదంపప్పుల్ని పొట్టు తొలగించుకొని తీసుకోవడం, స్మూతీలు-స్నాక్స్‌లో భాగం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. మెగ్నీషియం, జింక్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే గుమ్మడి గింజల్ని రాత్రంతా నీటిలో నానబెట్టడం వల్ల.. ఇందులోని ఫైటికామ్లం విచ్ఛిత్తి చెందుతుంది. ఇది శరీరంలోకి చేరి ఆహారంలోని పోషకాల్ని సులభంగా గ్రహించే శక్తిని శరీరానికిస్తుంది. గుమ్మడి గింజల్ని నానబెట్టడం వల్ల వాటి రుచి కూడా పెరుగుతుందట! వాల్‌నట్స్‌ని నీటిలో నానబెట్టడం వల్ల త్వరగా జీర్ణమై.. పోషకాల్ని గ్రహించే శక్తిని శరీరానికి అందిస్తాయి. అలాగే ఈ నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తోడ్పడతాయని ఓ అధ్యయనంలో తేలింది.

క్వినోవాను నానబెట్టుకొని వండుకుంటే అది త్వరగా ఉడుకుతుంది. అంతేకాదు.. ఇందులోని ఫైబర్ రెట్టింపై.. జీర్ణశక్తిని పెంచుతుంది. వండే ముందు ఓట్స్‌ని ఓ గంట పాటు నానబెట్టడం వల్ల వాటిలోని పిండి పదార్థాలు విచ్ఛిన్నమవుతాయి. అలాగే అందులోని ఫైటికామ్లం స్థాయులు కూడా తగ్గి.. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. అంతేకాదు.. వీటి రుచి కూడా పెరుగుతుందట!

వండే ముందు పప్పుల్ని నానబెట్టడం వల్ల వాటిలోని సంక్లిష్ట చక్కెరలు విచ్ఛిన్నమవుతాయి. తద్వారా పప్పులు త్వరగా జీర్ణమవుతాయి. అలాగే వండే సమయం కూడా ఆదా అవుతుంది.

**ఎంతసేపు నానబెట్టాలి?**

నట్స్, గింజల్ని నానబెట్టడం సరే.. కానీ వేటిని ఎంతసేపు నానబెట్టాలి? అన్న సందేహం చాలామందిలో ఉంటుంది. ఈ క్రమంలో నట్స్, గింజల్ని 6-8 గంటల పాటు నానబెట్టాలంటున్నారు నిపుణులు. అదే పప్పుల విషయానికొస్తే 8-12 గంటలు నానబెట్టడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు. ఇక నానబెట్టేటప్పుడు ఆ నీటిలో చిటికెడు ఉప్పు వేస్తే వాటి రుచి పెరుగుతుందట! అయితే వండేటప్పుడు మాత్రం నానబెట్టిన నీటిని వంపేసి.. ఒకట్రెండు సార్లు వాటిని కడిగి వండుకోవడం మంచిది.



## పిల్లలు ఎత్తు పెరగడం లేదా?

**'పిల్లలు ఎత్తు పెరగాలి.. ఎత్తుకు తగ్గ బరువుండాలి..' అని తల్లిదండ్రులు కోరుకోవడం సహజం. అయితే కొంతమంది చిన్నారుల్లో పెరుగుదల మందకొడిగా సాగడం, ఒక వయసొచ్చాక ఆగిపోవడం వల్ల సరైన ఎత్తు పెరగక పొట్టిగా కనిపిస్తుంటారు. తల్లిదండ్రుల జీన్స్ ఒక్కటే దీనికి కారణం అనుకుంటే పొరపాటే! ఎందుకంటే పోషకాహార లోపం, శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, వారుండే వాతావరణం..**

వంటివీ చిన్నారుల ఎత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పిల్లలు ఎత్తు పెరగడానికి కొన్ని వ్యాయామాలు దోహదం చేస్తాయంటున్నారు. మరి, ఏంటా వర్కవుట్లు?

**స్ట్రెచింగ్ వ్యాయామాలు..**

స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడానికి సులభంగా ఉండడంతో పాటు, పిల్లల ఎత్తు పెంచడంలో ఎంతో ప్రభావవంతంగా పని చేస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో నిటారుగా నిల్చొని కిందికి వంగుతూ కాలి వేళ్లను అందుకోవడం, కూర్చొని కాళ్లు ముందుకు చాపి చేతి వేళ్లతో కాళ్లను అందుకోవడం, శరీర పైభాగాన్ని ఇరువైపులా వంచుతూ చేసే వ్యాయామాలు.. ఇలాంటి వర్కవుట్లు వెన్నెముకకు ఫ్లెక్సిబులిటీని అందిస్తాయి. అది సులభంగా సాగేలా చేస్తాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం సులువవుతుందంటున్నారు నిపుణులు.

**వేలాడితే మంచిదే!**

పిల్లలు ఎత్తు పెరగడానికి చాలామంది నిపుణులు సూచించే వ్యాయామాలివి. బార్ హ్యాంగింగ్స్, హ్యాంగింగ్ రాడ్, పులప్స్, చిన్-అప్స్.. వంటి ఎక్సర్‌సైజెస్ వెన్నెముకను సులభంగా సాగేలా చేస్తాయి. తద్వారా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగచ్చు. అలాగే ఈ వ్యాయామాలు వెన్ను, భుజాల కండరాలకు దృఢత్వాన్ని అందించి ఫిట్‌గా మార్చుతాయి.

**యోగాసనాలతో..!**

కొన్ని రకాల యోగాసనాలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాదు.. పిల్లలు ఎత్తు పెరగడానికీ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరమంతటికీ చక్కటి వ్యాయామం అందుతుంది. అలాగే భుజాలు, వీపు, కాళ్లలోని కండరాలను బలంగా మార్చి సులభంగా సాగేలా చేస్తాయి. ఇక చక్రాసనం వల్ల భుజాలు, పాదాలపై ఒత్తిడి పడుతుంది. తద్వారా అక్కడి కండరాలు దృఢమవడంతో పాటు సాగుతాయి. ఫలితంగా ఎత్తు పెరిగే ప్రక్రియ వేగవంతమవుతుంది.

**స్కిప్పింగ్-స్విమ్మింగ్**

స్కిప్పింగ్ ఆడడమంటే ఆడపిల్లలకు భలే సరదా. ఎంతో సరదాగా చేసే ఈ వ్యాయామం వారి శరీరానికి దృఢత్వాన్ని అందించడమే కాదు.. గుండె ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది. అలాగే ఈ వర్కవుట్‌లో భాగంగా ఎగిరి దూకే క్రమంలో వెన్నెముక, భుజాలు, కాళ్లలోని కండరాలు ఫ్లెక్సిబుల్‌గా మారతాయి.. సులభంగా సాగేలా తయారవుతాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం ఈజీ అవుతుంది. ఇక ఈత కొట్టే క్రమంలో కూడా శరీరాన్ని ముందుకు సాగదీస్తాం. తద్వారా వెన్నెముకకు చక్కటి వ్యాయామం అందుతుంది. ఇది కూడా ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.

**ఇవి కూడా!**

మన శరీరంలో  అనే పెరుగుదలను ప్రేరేపించే హార్మోన్ ఉంటుంది. ఇది పిల్లల్లో నిద్రపోయినప్పుడు మాత్రమే విడుదలవుతుందట! అందుకే చిన్నారులు ఎంత సుఖంగా నిద్రపోతే అంతగా ఎత్తు పెరుగుతారంటారు.

విటమిన్ 'డి' సైతం చిన్నారులు ఎత్తు పెరిగేందుకు ప్రేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ఇది కండరాలు, ఎముకల సామర్థ్యం పెరిగేలా చేసి.. పరోక్షంగా ఎత్తు పెరగడానికి సహకరిస్తుంది. ఇందుకోసం రోజూ కాసేపు చిన్నారుల్ని ఎండలో ఆడుకునేలా ప్రోత్సహించడం.. చేపలు, పుట్టగొడుగులు, గుడ్లు.. వంటి విటమిన్ 'డి' అధికంగా లభించే ఆహార పదార్థాలు వారి డైట్‌లో భాగం చేయడం మంచిది.

పిల్లలకు అందించే ఆహారంలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు.. ఇలా అన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం సీజనల్ పండ్లు, అన్ని రకాల కాయగూరలు-దుంపలు, ఆకుకూరలు.. వంటివన్నీ వారి ఆహారంలో చేర్చాలి. ఇవే వారిని బలంగా, ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తాయి.

అయితే పిల్లలు ఎత్తు పెరిగేందుకు దోహదం చేసే ఈ వ్యాయామాలన్నీ వారికి చిన్నతనం నుంచే అలవాటు చేయడం మరీ మంచిది. ఒకవేళ ఇప్పుడిప్పుడే కొత్తగా నేర్చుకుంటోన్న వారైతే.. నిపుణుల పర్యవేక్షణలో సాధన చేయించడం వల్ల వాటిని సరైన రీతిలో చేయగలుగుతారు. సత్వర ఫలితాలు పొందగలుగుతారు. అలాగే వారితో చేయించే వ్యాయామాలు, వారికి అందించే పోషకాహారం విషయంలో ఏవైనా సందేహాలుంటే నిపుణుల్ని అడిగి నివృత్తి చేసుకోవడం మాత్రం మర్చిపోవద్దు.



# లీగ్ చరిత్రలో పంజాబ్ రికార్డుల మోత

ఐపీఎల్లో పంజాబ్ కింగ్స్ మంగళవారం కమాల్ చేసింది. 111 పరుగులు చేసినా కూడా విజయం దక్కించుకుని ఔరా అనిపించింది. బంతికో పరుగు చేసిన ఇంకా 8 బంతులు మిగిలి ఉండే అతి చిన్న టార్గెట్ ను కూడా కాపాడుకుంది. ముఖ్యంగా చిన్న పాటి టార్గెట్ ను కాపాడుకోడానికి తన బౌలర్లను కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వాడుకున్న తీరు, వారిలో ఉత్సాహాన్ని నింపిన తీరు మాటలకందనిది. ఇదే జట్టు అంతకముందు సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో 245 పరుగుల టార్గెట్ ను కాపాడుకోలేక 8 వికెట్లతో ఓడిపోయింది. అయితే కోల్ కతా నైడ్ రైడర్స్ పై మాత్రం తమ జూలు విదిల్చింది. కేవలం 111 పరుగులను డిఫెండ్ చేసుకుని లీగ్ చరిత్రలో ఈ ఘనత సాధించిన జట్టుగా నిలిచింది. అయితే ఆశ్చర్యకరంగా కేకేఆర్ పైనే మరో రికార్డును కూడా పంజాబ్ కలిగి ఉంది. ఐపీఎల్లోనే కాకుండా టీ20 చరిత్రలోనే అత్యధిక పరుగుల ఛేదన రికార్డు కూడా పంజాబ్ పేరిటే ఉంది. గతేడాది కేకేఆర్ పై 262 పరుగులను ఛేజ్ చేసి రికార్డుల్లోకి ఎక్కింది. ఈ మ్యాచ్ ను తలుచుకుంటే క్రికెట్ అభిమానులకు ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుంది. ఈ మ్యాచ్ కు ముందు కేవలం 8 మ్యాచ్ ల్లో రెండు విజయాలతో ఉన్న పంజాబ్.. కేకేఆర్ పై తన జూలు విదిల్చింది. ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన ఈ మ్యాచ్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 261 పరుగుల భారీ స్కోరు చేసింది. ఫిల్ సాల్ట్ (75), సునీల్ నరైన్ (71) ఆకాశమే హద్దుగా చెలరేగారు. మరొక జట్టైతే ఈ భారీ స్కోరును చూసి బెంబేలెత్తిపోయేది. అయిత విజయమో, వీర స్వర్గమో అన్నట్లుగా చెలరేగిన పంజాబ్.. మరో ఎనిమిది బంతులు మిగిలి ఉండగానే, 8 వికెట్లతో ఈ టార్గెట్ ను ఛేజ్ చేసింది. ముఖ్యంగా జానీ బెయిర్ స్టో (108) సెంచరీతో కదం తొక్కగా, ప్రభు సిమ్రాన్ (54), శశాంక్ సింగ్ (68) విరోచిత ఫిఫ్టీలతో జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. ఇక తాజా సీజన్ కు వచ్చే సరికి మరో రకంగా కేకేఆర్ కు పంజాబ్ చుక్కలు చూపించింది. ఈ సీజన్ లో అంతంతమాత్రంగానే రాణించిన యుజ్వేంద్ర చాహల్.. ఈ మ్యాచ్ లో తన మాయను ప్రదర్శించాడు. గింగరాలు తిరిగే బంతులు వేసి, కేకేఆర్ కు చుక్కలు చూపించాడు. న్యూ చండీగడ్ స్టేడియంలో మంగళవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ కేవలం 15.3 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటయ్యింది. ఓపెనర్ ప్రభు సిమ్రాన్ సింగ్ (15 బంతుల్లో 30, 2 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో హర్షిత్ రాణా మూడు వికెట్లతో రాణించాడు. ఇక ఛేజింగ్ లో డిఫెండింగ్ చాంపియన్ కేకేఆర్ 15.1 ఓవర్లలో 95 పరుగులకు కుప్పకూలింది. మిడిలార్డర్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశీ (37) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. యజ్వేంద్ చాహల్ నాలుగు, మార్కో యన్సెన్ మూడు వికెట్లతో రాణించారు. ఇక గతేడాది పంజాబ్ చేతిలో ఓడిన కేకేఆర్ కి కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్ ఉండగా.. ఈ ఏడాది పంజాబ్ కెప్టెన్ గా శ్రేయస్ పగ్గాలు చేపట్టి, కేకేఆర్ పైనే మరుపురాని విక్టరీని సాధించడం కొసమెరుపు.






# ఢిల్లీ సూపర్ విక్టరీ

ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్ సూపర్ ఓవర్కు దారితీసింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 188 పరుగులు చేయగా, రాజస్థాన్ కూడా 188 పరుగులు మాత్రమే చేయగలిగింది. సూపర్ ఓవర్లో రాజస్థాన్ 11 పరుగులు చేసింది, ఢిల్లీ నాలుగు బంతుల్లోనే లక్ష్యాన్ని సాధించి ఐపీఎల్ లో ఐదో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ విజయంతో ఢిల్లీ జట్టు అగ్రస్థానానికి చేరుకుంది. అయితే సూపర్ ఓవర్ ద్వారా మ్యాచ్ విజేతను నిర్ణయించడం అనేది నాలుగేళ్ల అనంతరం ఇదే తొలిసారి. ఈ సూపర్ ఓవర్లో ఢిల్లీ క్యాపిటల్స్ ను విజేతంగా నిలపడంలో ఢిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ కీలక పాత్ర పోషించాడు. రాజస్థాన్ ఇన్నింగ్స్ చివరి ఓవర్ తో పాటు సూపర్ ఓవర్లోనూ అద్భుతంగా బౌలింగ్ చేసి ఢిల్లీకి సూపర్ విక్టరీని అందించాడు. సూపర్ ఓవర్ లో తడబడిన రాజస్థాన్ రాయల్స్ జట్టు పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.ఐపీఎల్ 2025లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంగా వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్ , రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన రాజస్థాన్ జట్టు బౌలింగ్ ఎంచుకుని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును బ్యాటింగ్ కు ఆహ్వానించింది. ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ కు 189 పరుగుల లక్ష్యాన్ని ముందు ఉంచింది. ఓపెనర్ అభిషేక్ పోరెల్ 37 బంతుల్లో 49 పరుగులు చేసి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఢిల్లీ జట్టు తరపున అభిషేక్ పోరెల్ తో పాటు కేఎల్ రాహుల్ (38), అక్షర్ పటేల్(34), ట్రిస్టన్ స్టబ్స్(34ి), అశుతోష్ శర్మ(15ి) రాణించారు.

ఇదిలా ఉండగా మొదట్లో దూకుడుగా ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ అనంతరం వికెట్లు పడిపోవడంతో నెమ్మదిగా ఆడింది. గత మ్యాచ్ లో అద్భుతంగా ఆడిన కరుణ్ నాయర్.. ఈ మ్యాచ్ లో ఒక్క పరుగు చేయకుండానే రనౌట్ గా వెనుదిరిగాడు. కానీ చివరి 5 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 77 పరుగులు చేసింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు పడగొట్టగా.. మహీశ్ తీక్షణ, వనిందు హసరంగా తలో వికెట్ తీశారు. 189 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్లు సంజూ శాంసన్(31 రిటైర్డ్ హర్ట్), యశస్వి జైస్వాల్(51) మంచి ఆరంభాన్ని అందించారు. గాయం కారణంగా సంజు శాంసన్ పెవిలియన్ చేరడంతో క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్(8) అంతగా రాణించలేకపోయాడు. అనంతరం వచ్చిన నితీష్ రాణా(51) హాఫ్ సెంచరీతో అద్భుతంగా రాణించాడు. నితీష్ రాణా తర్వాత ధ్రువ్ జురెల్(26) చివరి వరకు క్రీజులో నిలిచి రాజస్థాన్ ను గెలిపించేందుకు ప్రయత్నించాడు. కానీ చివరి ఓవర్లో 9 పరుగులు అవసరమైన సమయంలో మిచెల్ స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం 8 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఈ క్రమంలో మ్యాచ్ టైగా ముగిసింది. దీంతో సూపర్ ఓవర్ అనివార్యమైంది.సూపర్ ఓవర్లో ఢిల్లీ తరపున మిచెల్ స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. నాలుగు బంతులు మాత్రమే ఆడిన రాజస్థాన్ రాయల్స్ 11 పరుగులు చేసి 2 వికెట్లు కోల్పోయింది. సూపర్ ఓవర్ లో 2 వికెట్లు కోల్పోతే తర్వాత ఆడే అవకాశం ఉండదు. 12 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ కేవలం 4 బంతుల్లోనే విజయాన్ని సాధించింది. ఢిల్లీ బ్యాటర్లు(7), స్టబ్స్(6) సూపర్ ఓవర్లో రాణించారు.

## చాహల్ ను పొగడ్తలతో ముంచెత్తిన రేడియో జాకీ మహ్‌వశ్!

టీమ్ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్- రూమర్ గర్ల్‌ఫ్రెండ్ రేడియో జాకీ మహ్‌వశ్ డేటింగ్ చేస్తున్నట్లు కొంత కాలంగా వార్తలు వస్తున్నాయి. వాటికి ఆజ్యం పోస్తున్నట్టు మహ్‌వశ్ కూడా ఇండైరెక్ట్‌గా చాహల్‌పై పోస్టుల మీద పోస్టులు పెడుతోంది. ఇటీవల 'అతడే నాకు అన్నీ' అంటూ ఫ్యూచర్ హస్బెండ్ గురించి వీడియోలో చెప్పుకొచ్చిన ఈ చిన్నది తాజాగా మరో పోస్టు పెట్టింది.



చాహల్ ఫొటోను షేర్ చేసి కితాబిచ్చింది. మంగళవారం కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ బౌలర్ అద్భుతంగా రాణించాడు. మ్యాచ్ అనంతరం చాహల్‌ను మెచ్చుకుంటూ మహ్‌వశ్ తన ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ చేసింది. అతడితో కలిసి దిగిన సెల్ఫీని షేర్ చేసి- "నీ టాలెంట్ మామూలుగా లేదు. అందుకే ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా గుర్తింపు సాధించావ్. అసంభవ్!" అని క్యాప్షన్ ఇచ్చింది.మహ్‌వశ్ చేసిన మహ్‌వశ్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట నెట్టింట వైరల్‌గా మారింది. ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లను చాహల్, మహ్‌వశ్ కలిసి చూశారు. దీంతో వీరు ప్రేమలో ఉన్నట్లు రూమర్స్ మొదలయ్యాయి. అయితే వీరిద్దరూ ఈ ప్రచారాన్ని తోసిపుచ్చారు. కాగా, ఈ మధ్య చాహల్ ఆడుతున్న మ్యాచ్‌లన్నింటికీ వచ్చి మహ్‌వశ్ గ్యాలరీలో సందడి చేస్తోంది.ఇటీవల కూడా మహ్‌వశ్ చాహల్‌ను ఉద్దేశిస్తూ పోస్ట్ చేసింది. అతడితో తీసుకున్న సెల్ఫీని పోస్ట్ చేసింది. దానికి "ఇది మీ వాళ్లకు అన్నివేళలా సపోర్ట్‌గా నిలుస్తూ, వారి వెనక స్ట్రాంగ్‌గా నిలుస్తున్నందుకు. మీకోసం మేమందరం ఉన్నాం" అని వ్యాఖ్య జోడించింది. దీనికి చాహల్ స్పందించాడు. "మీరు నా వెన్నెముక. నేను ఎంతో ఉన్నతస్థాయిలో నిలిచేందుకు సహకరిస్తున్న మీకందరికీ థ్యాంక్స్" క్యాప్షన్ జోడించాడు. దీంతో వీరి ప్రేమ బంధం నిజమేనేమో అంటూ నెటిజన్లు అనుకుంటున్నారు. ఇదిలా ఉండగా చాహల్ ఇటీవలే తన భార్య ధనశ్రీ నుంచి విడాకులు తీసుకున్నాడు.

## 26 బంతుల్లో సెంచరీ చేసిన జైన్ నఖ్వీ

ఐపీఎల్ 2025 టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌లలో చాలా మంది బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ప్రియాన్ష్ ఆర్య, అభిషేక్ శర్మ వంటి యువ ఆటగాళ్లు తమ విధ్వంసకర బ్యాటింగ్‌తో అద్భుతాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఐపీఎల్ మధ్యలో 23 ఏళ్ల జైన్ నఖ్వీ 26 బంతుల్లో సెంచరీ సాధించి సంచలనం సృష్టించాడు. జైన్ నఖ్వీని క్రికెట్ లో కొత్త సంచలనంగా చూస్తున్నారు. విశేషమేమిటంటే జైన్ నఖ్వీ చివరి ఓవర్లో 6 బంతుల్లో వరుసగా



6 సిక్సర్లు కొట్టి చరిత్ర పుటల్లో తన పేరును నమోదు చేసుకున్నాడు. యూరోపియన్ టీ20 మ్యాచ్ లో జైన్ నఖ్వీ ఎంతో మంది బ్యాటర్లు కూడా కలలు కనే దానిని సాధించాడు. యూరోపియన్ టీ20లో టీమ్ సివిడేట్, మారో ర్ మిలానో జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో జైన్ నఖ్వీ అద్భుతంగా రాణించాడు. మార్స్టోర్ మిలానో తరపున ఆడిన జైన్ నఖ్వీ దాదాపు అద్భుతమే చేశాడు. చివరి ఓవర్లో జైన్ నఖ్వీ వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాదాడు. 26 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి చరిత్ర సృష్టించాడు. తన సెంచరీ పూర్తి చేసిన తర్వాత కూడా జైన్ నఖ్వీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. జైన్ నఖ్వీ 37 బంతుల్లో 160 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. జైన్ నఖ్వీ తన ఇన్నింగ్స్ లో 24 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టాడు. జైన్ నఖ్వీ 432.43 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేశాడు. మొదట బ్యాటింగ్ చేసిన వారో ర్ మిలానో జైన్ నఖ్వీ సెంచరీతో 2 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. జైన్ కాకుండా, అటా ఉల్లా 2 పరుగులు చేయగా, వాసల్ హుస్సేన్ 25 పరుగులు చేశాడు. 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సివిడేట్ జట్టు 9 ఓవర్లలో 106 పరుగులకు ఆలౌటైంది. సివిడేట్ తరపున షాబాజ్ మసూద్ అత్యధికంగా 34 పరుగులు చేశాడు.జైన్ నఖ్వీ ఇటలీ జట్టు తరపున ఆడుతున్నాడు. జైన్ నఖ్వీ ఇప్పటివరకు 4 టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ల్లో ఇటలీకి ప్రాతినిధ్యం వహించాడు. ఈ కాలంలో జైన్ నఖ్వీ 7 పరుగులు మాత్రమే చేశాడు.

## ఉద్యోగాలను ప్రకటించిన భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్

భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఉద్యోగాలను ప్రకటించింది. బోర్డు బుధవారం ఖాళీల గురించి సమాచారం ఇచ్చింది. మహిళల టీమ్ ఇండియాకు ప్రధాన ఫిజియోథెరపిస్ట్, కోచ్ అవసరం. బిసిసిఐ ఖాళీలతోపాటు అర్హతలు, అనుభవం ఎంత ఉండాలి అనే వివరాలను కూడా స్పష్టంగా తెలిపింది. ఈ పదవుల్లో పని చేసే వ్యక్తులు ఆటగాళ్ల ప్రదర్శనను మెరుగుపరచడంలో సహాయపడతారు. అలాగే గాయాల తర్వాత వేగంగా కోలుకోవడానికి పనిచేస్తారు.భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ సీనియర్ మహిళల టీమ్ ఇండియా కోసం రెండు ప్రధాన పోస్టులు ఖాళీగా ఉన్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. మొదటి పదవి ప్రధాన ఫిజియోథెరపిస్ట్



కోసం అయితే, రెండోది కండిషనింగ్ కోచ్ కోసం. ఈ రెండు పదవుల్లో పనిచేసే వ్యక్తులు బెంగళూరులో ఉన్న బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పని చేస్తారు. ఫిజియో బాధ్యత ఆటగాళ్లు గాయపడిన తర్వాత ఎక్కువగా ఉంటుంది. ఆటగాళ్ల త్వరగా కోలుకొని మళ్లీ మ్యాచ్‌లు ఆడేలా సహాయపడాలి. దీని కోసం ప్రతిరోజూ సెషన్లు ఉంటాయి. స్పోర్ట్స్ లేదా మస్కులోస్కెలిటల్ ఫిజియోథెరపీ/స్పోర్ట్స్ అండ్ ఎక్సర్‌సైజ్ మెడిసిన్/స్పోర్ట్స్ రీహాబిలిటేషన్‌లో స్పెషలైజేషన్ ఉంటాలి. దీంతోపాటు ఈ ఫిజియో థెరపీ విభాగంలో పీజీ చేసి ఉండాలి. అలాగే ఫిజియోథెరపీలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కూడా అవసరం అని బీసీసీఐ నోటిఫికేషన్‌లో పేర్కొంది. దరఖాస్తు చేసే ఫిజియోకు ఏదైనా జట్టు లేదా అథ్లెట్‌తో పనిచేసిన అనుభవం కూడా ఉండాలి అని చెప్పింది. స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ ఆటగాళ్ల కోసం వార్మ్‌అప్ షెడ్యూల్ చేస్తారు. అలాగే మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ చేయిస్తారు. వారు ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను కూడా చూసుకుంటారు. దీని కోసం ప్రత్యేక ప్రోగ్రామ్‌లను రూపొందించే బాధ్యత ఉంటుంది. ఈ పదవికి దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 7 సంవత్సరాల అనుభవం అవసరం ఉంటుందని బీసీసీఐ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. అలాగే ఏదైనా జట్టు లేదా అథ్లెట్‌తో పనిచేసిన అనుభవం కూడా ఉండాలి. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఉన్న అనుభవం బట్టి జీతం ఇస్తారు. సాధారణంగా ఫిజియోథెరపిస్టులకు పది నుంచి 50 లక్షల వరకు జీతం ఉంటే ఛాన్స్ ఉంది. పురుషుల జట్టులో పని చేసేవాళ్లకు కోట్లలో ఇస్తారు. మహిళా జట్టుతో పని చేసే స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌కు కూడా పది నుంచి 30 లక్షల వరకు ఇస్తారని తెలుస్తోంది. పురుషుల జట్టు నుంచి లాభాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అక్కడ పని చేసే స్టాఫ్‌కు ఎక్కువ జీతాలు చెల్లిస్తారు. మహిళా క్రికెట్ జట్టు ఇప్పుడిప్పుడో వృద్ధిలోకి వస్తున్నందున జీతాలు చెల్లింపు కూడా యావరేజ్‌గా ఉంటుంది. ఈ జీతాల గురించి మాత్రం తన నోటిఫికేషన్‌లో ఎలాంటి వివరాలు బీసీసీఐ ఇవ్వలేదు.

# లక్నో టీమ్‌తో చేరిన స్పీడ్ స్టార్ మయాంక్

ఐపీఎల్ 2025 ఇంట్రెస్టింగ్‌గా సాగుతోంది. ఉత్కంఠభరిత మ్యాచ్‌లతో అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. హై స్కోరు మ్యాచ్‌లతోనే కాకుండా.. లో స్కోరింగ్ గేమ్‌లు కూడా ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇస్తున్నాయి. ఇక ఈ సీజన్‌లో కొత్త కెప్టెన్ రిషబ్ పంత్ నాయకత్వంలో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ పర్వాలేదనిపిస్తోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడగా.. నాలుగు మ్యాచ్‌ల్లో గెలుపొందింది. 8 పాయింట్లతో పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కచ్చితంగా 8 విజయాలు సాధించాలి. గత మ్యాచ్‌లో చెన్నై చేతిలో ఓటమి పాలైన పంత్ సేన.. ఈ నెల 19న రాజస్థాన్ రాయల్స్‌తో సెకండాఫ్ పోరు మొదలు పెట్టనుంది. ఈ నేపథ్యంలోనే 156.7 %ఖవీూ౦% వేగంతో బౌలింగ్ చేసే ప్రమాదకరమైన భారత బౌలర్ జట్టులో చేరాడు. టీమిండియా సూపర్ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ లక్నో టీమ్‌లో



చేరాడు. మయాంక్ రీఎంట్రీపై ఎల్ఎస్‌జీ అధికారికంగా వీడియో ద్వారా ప్రకటించింది. సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేస్తూ.. 'మయాంక్ యాదవ్ ఈజ్ బ్యాక్' అనే క్యాప్షన్‌లో ఇచ్చింది. మయాంక్ వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరంగా ఉన్నాడు. ఆ తరువాత కోలుకున్నా.. కాలి వేలికి మళ్లీ గాయం కావడం.. ఈ గాయం ఇన్‌ఫెక్షన్‌కు గురి కావడంతో రీఎంట్రీ మరింత ఆలస్యమైంది.

గతేగాది టీమిండియా తరుఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన మయాంక్.. బంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరిగిన మూడు టీ20 మ్యాచ్‌లలో ఆడాడు. ఆ తరువాత వెన్నునొప్పి కారణంగా దేశీయ సీజన్‌కు దూరమయ్యాడు. బెంగళూరులోని %దీజజ×% సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాసం పొందాడు. మయాంక్ రీఎంట్రీపై లక్నో సూపర్ జెయింట్స్ కోచ్ జస్టిన్ లాంగర్ సంతోషం వ్యక్తం చేశాడు. మాయాంక్ ఇప్పుడు పరుగెత్తడం.. బౌలింగ్ చేయడం ప్రారంభించాడని.. ఇది భారత క్రికెట్, ఐపీఎల్ రెండింటికీ చాలా మంచి విషయమని అన్నారు. %చీజూ% లో మయాంక్ బౌలింగ్ వీడియో చూశానని.. అతను 90 నుంచి 95 శాతం ఫిట్‌గా కనిపించాడని చెప్పారు.ఈ సీజన్‌కు ముందు ఆటగాళ్ల గాయాలు లక్నో టీమ్‌ను బాగా దెబ్బ తీశాయి. మయాంక్ యాదవ్, మొహ్సిన్ ఖాన్, అవేష్ ఖాన్, ఆకాశ్‌దీప్ ఇలా అందరూ మొదట్లో గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే శార్దుల్ ఠాకూర్‌ను టీమ్‌లోకి తీసుకుంది. ఆ తరువాత అవేష్ ఖాన్, ఆకాష్ దీప్ గాయాల నుంచి కోలుకుని జట్టులో చేరారు. తాజాగా మయాంక్ యాదవ్ చేరికతో లక్నో బౌలింగ్ విభాగం మరింత బలంగా మారనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌లో మయాంక్ యాదవ్ తుది జట్టులో ఉండడం ఖాయమే. గత సీజన్‌లో స్థిరంగా గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తూ.. వేగంగా వికెట్లు పడగొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

# "కోర్ట్" చిత్రంతో కెరీర్ బెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం "సారంగపాణి జాతకం".

"జెంటిల్ మ్యాన్, సమ్మోహనం" చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ - శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్ శరవేగంగా సాగుతున్న నేపథ్యంలో మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూపా కొడవాయూర్, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, ఈ చిత్రంలో ముఖ్యపాత్రలు పోషించిన వెన్నెల కిషోర్, వైవా హర్ష, సాయి శ్రీనివాస్ వడ్లమాని, ఆదిత్య మ్యూజిక్ ప్రతినిధి నిరంజన్ పాల్గొన్నారు!

ఈ సమావేశంలో నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ సినిమా 25 తేదీన రిలీజ్ అవుతున్నది. జెంటిల్మన్, సమ్మోహనం తర్వాత మోహన్ కృష్ణతో మరోసారి సినిమా చేశాను. ఈ సినిమా అవుట్ పుట్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను. ఈ సినిమా హిట్ కావడం గ్యారెంటీ. ప్రియదర్శి, వెన్నెల కిషోర్, వైవా హర్ష, అవసరాల శ్రీనివాస్, వడ్లమాని శ్రీనివాస్, వీకే నరేష్ ఈ సినిమాకు అస్సెట్. ఓ మంచి ఫ్యామిలీ సినిమాను డెలివరీ చేస్తున్నాం అని అన్నారు.

హీరోయిన్ రూపా మాట్లాడుతూ.. సారంగపాణి జాతకం గురించి చెప్పాలంటే.. నేను స్వతహాగా జాతకాలు నమ్మను.కానీ ఈ సినిమా చేసిన తర్వాత జాతకాలను నమ్మడం




మొదలుపెట్టాను. విజయవాడలో డాక్టర్‌గా పనిచేసుకొందామంటే.. నన్ను యాక్టర్ చేశారు. సారంగపాణి జీవితంలో ట్విస్టులు ఈ సినిమాలో వినోదాన్ని పండిస్తుంది. సారంగపాణి జాతకంతో ప్రియదర్శి హ్యాట్రిక్ కొట్టబోతున్నాడు. దర్శకుడు ఇంద్రగంటి బంగారం లాంటి వారు. తెలుగు భాష పట్ల ఎంత ప్రేమ ఉంటుందో చెప్పలేం. ఆయన సినిమాలో నటించడం గర్వంగా భావిస్తున్నాం అని అన్నారు.

దర్శకుడు ఇంద్రగంటి మోహన కృష్ణ మాట్లాడుతూ.. సారంగపాణి జాతకం సినిమా కామెడీ, క్రైమ్ చిత్రం. క్రైమ్ అంశంతో కామెడీ సినిమాను అందించాం. నిర్మాత కృష్ణ ప్రసాద్ ఎంతో ప్రోత్సాహం అందించారు. నేను చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన చిత్రం. మీడియా వల్ల నా సినిమాలు ప్రజల్లోకి వెళ్లాయి. ఈ సినిమాను కూడా మీడియా వీలైనంత మేరకు ప్రేక్షకులకు చేరువయ్యేలా ప్రమోట్ చేయాలని కోరుకొంటున్నాను. కేవలం తెలుగు నటీనటులు నటించిన అచ్చ తెలుగు సినిమా సారంగపాణి జాతకం. మిమ్మల్ని అన్ని రకాలుగా మెప్పిస్తుంది అని అన్నారు.

హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. ఈ సినిమా ఏప్రిల్ 25వ తేదీన రిలీజ్ అవుతున్నది. ఇంద్రగంటి గారితో పనిచేయాలనే కోరిక నెరవేరింది. ఈ టీమ్‌తో మరోసారి వర్క్ చేయాలనే కోరిక కలిగింది. మంచి టీమ్‌తో ఈ సినిమా రూపొందింది. మండు వేసవిలో చల్లని ప్రశాంతమైన వాతావరణం కలిగితే ఎంత ఆనందం ఉంటుందో.. ఈ సినిమా కూడా అలాంటి అనుభూతిని కలిగిస్తుంది. వినోదంతో కూడిన మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. తప్పకుండా థియేటర్‌లో చూడండి. 25వ తేదీన మిమ్మల్ని నేను థియేటర్‌లో కలుస్తాను. నేను ఎప్పుడూ మంచి సినిమా అందించేందుకు ప్రయత్నిస్తున్నాను అని అన్నారు..

వెన్నెల కిషోర్ మాట్లాడుతూ.. ట్రైలర్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. నిర్మాత కృష్ణ ప్రసాద్ గుడ్ కాప్. దర్శి గారు.. కోర్టు విజయం తర్వాత డాషింగ్‌గా కనిపిస్తున్నారు. హీరోయిన్ రూపా మంచి టాలెంటెడ్ నటి. ఈ సినిమా పూర్తి వినోద భరిత చిత్రం. ఈ సినిమా తప్పకుండా నచ్చుతుంది. కాబట్టి థియేటర్‌లో చూడండి అని అన్నారు.

వైవా హర్ష మాట్లాడుతూ.. శ్రీదేవీ మూవీస్ యూనివర్సిటీ లాంటింది. కృష్ణ ప్రసాద్ డీన్ లాంటి వ్యక్తి. ఇంద్రగంటి నా ఫేవరేట్ లెక్చరర్. నా క్లాస్ మేట్‌లో దర్శి, రూపా. నా కాలేజీలో సీనియర్ స్టూడెంట్ వెన్నెల కిషోర్ గారు. ఈ సినిమాలో నటించడం వల్ల లైఫ్ లాంగ్ బాండ్ ఏర్పడింది. ఈ సినిమా 25వ తేదీన రిలీజ్ అవుతుంది. వేసవి సెలవులు ప్రారంభమవుతున్నాయి. కాబట్టి కుటుంబ సభ్యులందరూ థియేటర్‌లో చూసి ఆనందించండి అని అన్నారు.

వడ్లమాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. సారంగపాణి చిత్రంలో ప్రియదర్శికి తండ్రిగా నటిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు ఇంద్రగంటి మోహన కృష్ణకు రుణపడి ఉంటాను. తెగిపడుతున్న చేతులు, ఊడిపడుతున్న కనుగుడ్లు లాంటి సినిమాల మధ్య మంచి వినోద భరిత చిత్రాన్ని ఆయన అందిస్తున్నాడు. పరభాష నటులు లేకుండా అంతా తెలుగు నటీనటులు నటించిన చిత్రం. తండ్రి పాత్రతో నాకు నటుడిగా ప్రమోషన్ కల్పించిన ఇంద్రగంటికి మరోసారి ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను అని అన్నారు.

# మధురం"ట్రైలర్ విడుదల చేసిన మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్

"మధురం"చిత్రం మధురమైన విజయాన్ని అందుకోవాలి :వీవీ వినాయక్

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్




అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను సక్సెస్ ఫుల్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ విడుదల చేశారు. అనంతరం డైరెక్టర్ వీవీ వినాయక్ మాట్లాడుతూ "ట్రైలర్ చాలా ప్లెజెంట్‌గా ఉంది. మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో బంగార్రాజు ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ మధురం చిత్రం మధురమైన విజయం సాధించి హీరోగా ఉదయ్ రాజ్‌కి, దర్శకుడిగా రాజేష్‌కి, మంచి భవిష్యత్తు రావాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్" అని చెప్పారు.

ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, రఘు కుంచె, దర్శకులు విజయ్ కుమార్ కొండా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ "'మధురం' ట్రైలర్ చాలా బాగుంది. టీనేజ్ లవ్ స్టోరీ చూడగానే నా ఫ్లాష్‌బ్యాక్ గుర్తొచ్చింది. 2008లో నేను ఫస్ట్ డైరెక్షన్ చేసిన సినిమా 'అందమైన మనసులో'. అది పదమూడేళ్ల అమ్మాయి లవ్ స్టోరీ. ఆ టైమ్‌లో సినిమా చూసినవాళ్లంతా పదేళ్లు తర్వాత రావాల్సిన సినిమా అన్నారు. అలాంటి కాన్సెప్ట్‌తోనే ఇప్పుడు ఈ సినిమా రావడం ఆనందంగా ఉంది. ఇలాంటి ప్రయోగాత్మక ప్రేమకథలు రూపొందించడం కత్తిమీద సాములాంటిది. కానీ ట్రైలర్ చూశాక ఎమోషన్ బాగా వర్కవుట్ అయ్యిందని అనిపించింది. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని నమ్ముతున్నా. ఇలాంటి చిత్రాలను ఎంకరేజ్ చేస్తే బంగార్రాజు లాంటి కొత్త ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీకి వస్తారు. టీమ్ అందరికీ గుడ్ లక్" అని అన్నారు.

రఘుకుంచె మాట్లాడుతూ "ఈ చిత్రంలోని పాటలన్నీ మధురాతి మధురంగా ఉన్నాయి. ట్రైలర్ కూడా చాలా బాగుంది. 90స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన చిత్రాలన్నీ పెద్ద హిట్ అయ్యాయి. ఈ సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా. ప్రతి ఒక్కరి జీవితంలో ఫస్ట్ లవ్ స్టోరీకి ఒక ప్రత్యేకత ఉంటుంది. అలాంటి కంటెంట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఉదయ్ రాజ్ హీరోగా మరిన్ని పెద్ద సినిమాలు చేయాలి. తనతోపాటు టీమ్ అందరికీ మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నా"అని అన్నారు.

దర్శకులు విజయ్ కుమార్ కొండా మాట్లాడుతూ "ఈ టైటిల్ ఎంత మధురంగా ఉందో.. సినిమా కూడా అంతే మధురంగా ఉంటుంది. తొంభైల కాలంలోని స్వచ్ఛమైన ప్రేమను ఇందులో చూపిస్తున్నారు. ప్రేక్షకులకు చక్కని అనుభూతిని కలిగిస్తుంది. పాటలన్నీ చాలా వినసొంపుగా ఉన్నాయి. హీరో హీరోయిన్స్ బాగా పెర్ఫార్మ్ చేశారు. టీమ్ అందరికీ ఈ చిత్రం మధురమైన హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా"అని అన్నారు.

హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ "మా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్ గారికి ధన్యవాదాలు. ఆయన సపోర్ట్ మర్చిపోలేనిది. ఇక ఈ సినిమా పూర్తి చేయడానికి బంగార్రాజు గారు చాలా సపోర్ట్ చేశారు. బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా మంచి అవుట్‌పుట్ రావాలనుకున్నారు. డైరెక్టర్ రాజేష్ గారు వెరీ హార్డ్ వర్కర్. నైంటీస్ కథ కావడంతో చాలా కేర్ తీసుకుని రూపొందించారు. మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందించారు. డీవోపీ మనోహర్ గారు చక్కని విజువల్స్ ఇచ్చారు. ఈ చిత్రం ఆడియెన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది"అని చెప్పారు.

దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ "ఈ కథను ఎంత బాగా రాసుకున్నానో.. అంతే చక్కని టీమ్ కుదిరింది. హీరో ఉదయ్, హీరోయిన్ వైష్ణవి చాలా బాగా నటించారు. కెమెరామేన్ మనోహర్ గారు మంచి విజువల్స్ అందించారు. వెంకీ వీణ సంగీతం అందర్నీ అలరిస్తుంది. ప్రొడ్యూసర్ బంగార్రాజు గారు చేసిన సపోర్ట్‌తో బెస్ట్ అవుట్‌పుట్ వచ్చింది. అలాగే నాకు సహకరించిన టీమ్‌కు, ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్ గారికి థ్యాంక్స్"అని చెప్పారు.

హీరోయిన్ వైష్ణవి సింగ్ మాట్లాడుతూ.."ఇదొక యూత్ ఫుల్ ఎంటర్టైనర్. ఇందులోని నా క్యారెక్టర్ అందరికీ నచ్చుతుంది. ఉదయ్ రాజ్ చాలా సపోర్ట్ చేశారు. ఇలాంటి మంచి కాన్సెప్ట్ లో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్" అని చెప్పారు.

నిర్మాత యం బంగార్రాజు మాట్లాడుతూ.. "ఈ చిత్రం చాలా మధురంగా ఉంటుంది. కొత్త నిర్మాతను అయినా ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేశారు. సినిమా ప్రతి ఒక్కరికీ నచ్చేలా ఉంటుంది. అలాగే మా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్ గారికి ధన్యవాదాలు"అని చెప్పారు.

తమను సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ చెప్పారు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మహేంద్ర.

నటులు జెమిని సురేష్, కిట్టయ్య, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి పాన్ ఇండియా మూవీ "45" టీజర్ లాంఛ్, త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న సినిమా

శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "45". ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్ బ్యానర్ పై శ్రీమతి. ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా "45" సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

నిర్మాత ఎం.రమేష్ రెడ్డి మాట్లాడుతూ - మా 45 మూవీ టీజర్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ సినిమాను మేమంతా ఇష్టపడి, కష్టపడి చేశాం. మీ సపోర్ట్ మా మూవీకి కావాలి. ఇలాంటి కాన్సెప్ట్ సినిమా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటిదాకా రాలేదని చెప్పగలను. ఇప్పుడున్న సామాజిక పరిస్థితులకు 45 లాంటి మూవీ కావాలి. సనాతన ధర్మం గురించి ఈ చిత్రంలో అంశాలుంటాయి. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ తో 45 మూవీ ఆకట్టుకుంటుంది. ట్రైలర్ లాంఛ్ లో మా మూవీ గురించి మరింత వివరంగా మాట్లాడుతాను. అన్నారు.

దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ - 45 మూవీని శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టితో చేయడం సంతోషంగా ఉంది. శివరాజ్ కుమార్ గారికి కథ చెప్పినప్పుడు ఈ సినిమాకు నువ్వే డైరెక్షన్ చేయి అని ఎంకరేజ్ చేశారు. ఆయన మాటతోనే ఈ సినిమాకు దర్శకత్వం చేసే కాన్ఫిడెన్స్ వచ్చింది. శివరాజ్ కుమార్ గారు ఈ సినిమాలో ఒక కొత్త తరహా పాత్రలో కనిపిస్తారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకున్నా, ఎంతో సపోర్ట్ చేసి సినిమాలో నటించారు. ఉపేంద్ర గారిని ఎలాంటి పాత్రలోనైనా డైరెక్టర్స్ చూపించగలరు. ఆయన దర్శకులకే దర్శకుడు. 45 మూవీని మూవీని ముందుగా సీజీ, డైలాగ్స్, బీజీఎంతో సహా విజువలైజ్ చేసి, ఆ తర్వాత షూటింగ్ చేశాం. ఈ పద్ధతి వల్ల ఒక్క సీన్ కూడా వేస్టేజ్ ఉండదు , ప్రొడ్యూసర్స్ కు బడ్జెట్ ఆదా అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప దర్శకులు ఉన్నారు. వారు కూడా ఇలాంటి ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నా. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో స్క్రీన్ ప్లే పరంగా కొత్తదనంతో ఉండే చిత్రమిది. అన్నారు.

హీరో ఉపేంద్ర మాట్లాడుతూ - 45 మూవీలో నన్ను చాలా కొత్తగా చూపించారు దర్శకుడు అర్జున్ జన్యా. ఆయన కథ చెప్పేందుకు వచ్చినప్పుడు నేను ఇంట్లో కాజువల్ గా ఉన్నాను. అది చూసి ఈ మూవీలో నా గెటప్ అలాగే ఉండాలని డైరెక్టర్ చెప్పారు. ఈ చిత్రంలో ఓం సినిమాకు సంబంధించిన ఓ డైలాగ్ ఉంటుంది. ఆ డైలాగ్ ను ఎంతో క్రియేటివ్ గా ఈ మూవీలో ఉపయోగించారు దర్శకుడు అర్జున్ జన్యా. ఆయన వందకు పైగా చిత్రాలకు సంగీతాన్ని అందించారు. అందులో ఎన్నో సూపర్ హిట్స్ ఉన్నాయి. అలాంటి క్రియేటివ్ మ్యూజిక్ డైరెక్టర్ ఈ చిత్రంతో దర్శకుడు కావడం సంతోషంగా ఉంది. శివరాజ్ కుమార్ గారితో ఓం సినిమా రూపొందించాను. ఆ సినిమా షూటింగ్ రెండో రోజే నేను గొప్ప దర్శకుడిని అవుతానని మీడియా ముందు చెప్పారు. శివన్న అలా చెప్పడం చూసి నేను కంగారుపడ్డాను. లేదు నువ్వు దర్శకుడిగా గొప్ప స్థాయికి వెళ్తావని చెప్పారు.




ఆయనతో కలిసి ఈ సినిమాలో నటించడం సంతోషంగా ఉంది. 45 మూవీ స్టోరీ ఏంటి, మా క్యారెక్టర్స్ ఏంటి అనేది ప్రస్తుతానికి సస్పెన్స్. అయితే ఇందులో క్లాస్, మాస్, ఎంటర్ టైనింగ్ ఎలిమెంట్స్ అన్నీ ఉంటాయి. కూలీ సినిమాలో రజినీకాంత్, నాగార్జున గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. రజినీకాంత్ గారికి నేను ఏకలవ్య శిష్యుడిని. అన్నారు.

హీరో శివరాజ్ కుమార్ మాట్లాడుతూ - దర్శకుడు అర్జున్ జన్యా 45 సినిమా కథను నాకు నాలుగు నుంచి ఐదు నిమిషాలు చెప్పారు. అలా ఈ సినిమాకు 45 అనే టైటిల్ పెట్టుకున్నాం. కథ చెప్పాక అర్జున్ జన్యా మరో దర్శకుడికి ఎవరికైనా డైరెక్షన్ బాధ్యతలు ఇస్తానని అన్నాడు. ఈ కథకు నువ్వే న్యాయం చేయగలవు అని చెప్పి అర్జున్ ను ఒప్పించాను. ఈ చిత్రంలో ఉపేంద్రతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. అతను ఎంతో టాలెంటెడ్. సినిమానే లోకంగా బతుకు తుంటాడు. ఎన్నో విషయాలు ఉపేంద్ర నుంచి నేర్చుకున్నాను. ఈ రోజు రాజ్ బి శెట్టి ఈవెంట్ కు రాలేకపోయారు. 45 సినిమాలో నేను, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ఎవరి పాత్రలదీ పైచేయి కాదు. కథే ఈ సినిమాకు హీరో. కథే మెయిన్ స్కోర్ చేస్తుంది. డైరెక్టర్ అర్జున్ కు మంచి పేరొస్తుంది. కొత్త స్క్రీన్ ప్లేను తెరపై చూస్తారు. ఈ సినిమా షూటింగ్ చివరలో నాకు క్యాన్సర్ అని తెలిసింది. కీమో థెరపీ తీసుకుంటూనే షూటింగ్ చేశాను. నాకు మా మూవీ టీమ్ ఎన్నో మినహాయింపులు ఇస్తాం, మీరు అది చేయొద్దు ఇది చేయొద్దు అని అన్నారు కానీ నేను చేయగలిగినప్పుడు మోసం చేయడం నాకు ఇష్టం ఉండదు. అందుకే నా క్యారెక్టర్ కు ఉన్న అన్ని రకాల సీన్స్ చేశాను. రామ్ చరణ్ గారితో కలిసి పెద్ది చిత్రంలో నటిస్తున్నాను. చరణ్ వ్యక్తిత్వం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. జైలర్ సినిమాలో నా పాత్రకు అంత రెస్పాన్స్ వస్తుందని ఊహించలేదు. రజినీకాంత్ కోసమే ఆ సినిమా చేశాను. ఇప్పుడు జైలర్ 2లోనూ కనిపించబోతున్నా. అన్నారు.

# హరిహరవీరమల్లు పవన్ యాక్షన్ సీన్స్

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు- ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు. ఇందులో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె కూడా ఇటీ-వల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమాలోని ప్రతి అంశంలో పవన్ భాగమయ్యారని తెలిపారు. రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మే9న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# చౌర్య పాఠం' గ్రిపింగ్ క్రైమ్-కామెడీ ఎంటర్‌టైనర్

**కాన్సెప్ట్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది . ఏప్రిల్ 25న అందరూ థియేటర్స్ కి వచ్చి సినిమాని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ధమాకా మేకర్ త్రినాథరావు నక్కిన**

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్ లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్ గా 'చౌర్య పాఠం'




ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. కారణాలు ఏమైనా ఈ మధ్యకాలంలో ఆడియన్స్ థియేటర్స్ రావడం తగ్గింది. ఇలాంటి సమయంలో అంతా కొత్తవారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే. అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. నిర్మాత మీద విపరీతమైన గౌరవం పెరిగింది. మౌత్ పబ్లిసిటీ పై నమ్మకంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. మేము వయసుకు వచ్చాం అలానే లిమిటెడ్ థియేటర్స్ లో రిలీజ్ తర్వాత మౌత్ టాక్ తో ఆ సినిమా చాలా పెద్ద విజయం సాధించింది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేస్తున్నాం. దయచేసి ఆడియన్స్ ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ సినిమా చూడండి. కార్తీక్ చెప్పిన కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. తను చెప్పిన కాన్సెప్ట్ అసలు క్రైమ్ లేని ఊరు. ఒక్క కేసు కూడా ఫైల్ అవ్వలేదు. నాకు చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. దాన్ని బేస్ చేసుకుని ఒక కథ చేశాం. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు. ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న ప్రాసెస్ లో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ. ఇది టెక్నికల్ గా నన్ను చాలా ఇంప్రెస్ చేసింది. దీనికి అద్భుతమైన లవ్ స్టోరీ రాసాడు నిఖిల్. దేవ్ జాండ్ బెస్ట్ సాంగ్స్ ఇచ్చాడు. పెద్ద సినిమా విజువల్స్ లా ఉంటాయి. జీరో లెవల్ ఆక్సిజన్ షూట్ చేశాం. ఇది ఒక డార్క్ కామెడీ ఫిలిం. టెక్నికల్ గా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. 14 సెట్స్ వేశాం. చాలా కష్టపడి సినిమా తీశాం. అందరూ చాలా సపోర్ట్ చేశారు. రోల్ రీడ చాలా మంచి ప్రమోషనల్ సాంగ్ ఇచ్చాడు. నేను స్వయంగా రీ రికార్డింగ్ దగ్గర ఉన్నాను. చాలా అద్భుతంగా వచ్చింది. చాలామంది డిస్ట్రిబ్యూటర్స్ కి ఈ సినిమా చూశారు. అందరూ ముక్తకంఠంతో మ్యూజిక్ డైరెక్టర్ ని మెచ్చుకున్నారు. ప్రేక్షకులందరికీ చేతులెత్తి నమస్కరించి అడుగుతున్నాను. ఈ సినిమా కోసం థియేటర్స్ కి రండి. చూడండి. నచ్చితే నలుగురికి చెప్పండి. మీరు సినిమా చూస్తేనే మేము సినిమా తీగలం. 25న ఈ సినిమాని గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నాం. మీరంతా ఫ్యామిలీస్ తో రండి. హ్యాపీగా చూడండి. టీం చాలా కష్టపడ్డారు. వాళ్ళందరికీ మంచి ఫ్యూచర్ మీరు ఇస్తారని భావిస్తున్నాను. ఇంద్ర చాలా కష్టపడ్డాడు. డే అండ్ నైట్ పని చేశాడు. హీరోయిన్ చాలా అద్భుతంగా పెర్ఫాం చేసింది. సినిమాలో చాలా ఎక్సలెంట్ గా ఉంది. నిఖిల్ చాలా అద్భుతంగా ఈ సినిమా రాశాడు. ఈ సినిమాని చూసి మా అందరిని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను'అన్నారు.

హీరో ఇంద్రరామ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది. త్రినాథ్ గారు ధమాకాతో 100 కోట్లు సినిమా కొట్టారు. ఆయన అనుకుంటే చాలా పెద్ద స్టార్ కాస్ట్ తో ఈ సినిమా చేయొచ్చు. ఆయన కొత్తవారికి ఛాన్స్ ఇద్దామని నాకు నిఖిల్ కి పాయల్ కి దాదాపు ఇందులో ఉన్న అందరికీ అవకాశం ఇచ్చారు. ఈ సినిమాకి సంబంధించి ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. కొత్తవారికి ఛాన్స్ ఇస్తేనే కొత్త ప్రతిభ బయటకు వస్తుంది. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది ఏప్రిల్ 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఆడియన్స్ ఈ సినిమాని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను'అన్నారు

హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఇది నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్యూ. అవుట్ ఫుట్ చాలా అద్భుతంగా వచ్చింది. ఏప్రిల్ 25 వస్తుంది. మీరందరూ సపోర్ట్ చేసి పెద్ద విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నాను. ఈ సినిమాకి తెలుగు డబ్బింగ్ నేనే చేశాను. ఏప్రిల్ 25న థియేటర్స్ లో కలుద్దాం'అన్నారు.

డైరెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ.. మా నిర్మాత త్రినాధ రావు గారికి, కథ ఇచ్చిన కార్తీక్ గారికి, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా అద్భుతంగా వచ్చింది. ఇంద్ర చాలా కష్టపడ్డాడు. తను ఆఫ్ స్క్రీన్ ఆన్ స్క్రీన్ చాలా హార్డ్ వర్క్ చేశాడు. ఈ కష్టం మంచి ప్రతిఫలాన్ని ఇస్తుందని నమ్ముతున్నాను. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. తప్పకుండా ఏప్రిల్ 25న థియేటర్స్ కి వచ్చి సినిమా చూడండి. కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.

రోల్ రీడా మాట్లాడుతూ.. ఈ మూవీతో ఏడ తిన్నరక ట్రావెల్ చేస్తున్నాను ఇందులో ఒక సాంగ్ కంప్లీట్ గా కంపోజ్ చేసి ర్యాప్ పాడాను చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇది. దేవ్ చ దేవి జాన్ తో కలిసి వర్క్ చేయడం వెరీ హ్యాపీ. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ ఈ సినిమా కచ్చితంగా అందరిని అలరించబోతుంది

యాక్టర్ క్రిష్ మాట్లాడుతూ.. మా టీమ్ అందరికీ థాంక్యూ ప్రొడ్యూసర్ త్రినాథ్ గారికి డైరెక్టర్ గారికి ఈ సినిమా వెరీ లెజెండ్ జర్నీ చాలా బ్యూటిఫుల్ గా వచ్చింది. స్క్రీన్ మీద మీ అందరూ తప్పకుండా ఎంజాయ్ చేస్తారని నమ్మకం ఉంది. అందరూ థియేటర్స్ లో చూసి గొప్పగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756